

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

4-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 245, పేజీలు : 8+4 వెల : 6.50


**ఇరాన్ విమానానికి బాంబు బెదిరింపు** 5లో

**6న జోడో యాత్రకు సోనియా గాంధీ**



## వాయుసేనలోకి 'ప్రచండ'

### స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధ హెలికాప్టర్లు

**న్యూఢిల్లీ :** స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన అత్యాధునిక తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్' భారత వాయుసేనలోకి చేరింది. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నాలుగు 'ప్రచండ్' హెలికాప్టర్లను లాంఛనంగా వైమానిక దళంలోకి ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి, సైనిక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
పర్వత ప్రాంతాల్లో మోహరింపు కోసం రూపొందించిన 'ప్రచండ్' హెలికాప్టర్లను హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) తయారు చేసింది. దేశ సైనిక సామర్థ్యాన్ని పెంచేందుకు స్వదేశీ పరిజ్ఞానంతో తేలికపాటి హెలికాప్టర్లను సమకూర్చేందుకు 2020 మార్చిలో ప్రధాని మోడీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. తొలుత 15 హెలికాప్టర్ల కోసం రూ.3887 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.
వీటిలో 10 హెలికాప్టర్లను వాయుసేనకు, ఐదింటిని సైన్యానికి ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం నాలుగు 'ప్రచండ్' హెలికాప్టర్లను వాయుసేనలో ప్రవేశపెట్టారు. రానున్న రోజుల్లో మరిన్ని 'ప్రచండ్' హెలికాప్టర్లను సమ కూర్చుకుంటామని వాయుసేన అధికారులు ≫2

## స్వీడిష్ శాస్త్రవేత్తకు వైద్యంలో నోబెల్

### హోమినిన్ జినోమ్‌ను ఆవిష్కరించిన స్వాంటె పాబో



**స్టాక్‌హోం:** అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదిగా భావించే నోబెల్ పురస్కారం 2022కు వైద్యశాస్త్ర విభాగంలో స్వీడన్ శాస్త్రవేత్త స్వాంటెపాబోను ఎంపిక చేశారు. మానవ పరిణామక్రమంలో అంతరించిపోయిన హోమినిన్ జన్యువులను(జీనోమ్‌ను) ఆవిష్కరించినందుకు పాబోను ఈ బహుమతికి ఎంపిక చేశారు. స్వీడన్ స్టాక్‌హోంలోని కరోలిన్‌స్కా ఇనిస్టిట్యూట్‌లోని నోబెల్ బృందం ఈ బహుమతిని ప్రకటించింది. గతేడాది ఇదే రంగంలో ఉష్ణ గ్రాహకాలు, శరీర స్పర్శపై పరిశోధనలకు అమెరికాకు చెందిన డేవిడ్ జూలియస్, అర్డెమ్ పటాపౌటియన్‌లు సంయుక్తంగా నోబెల్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. నోబెల్ గ్రహీతలకు 10 లక్షల స్వీడిస్ క్రోనర్లను(దాదాపు 9 లక్షలడాలర్లు) అందిస్తారు. ఈ బహుమతులను ఈ ఏడాది డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు ≫2

## మునుగోడు సహా దేశంలోని 7 సీట్లకు నవంబర్ 3న ఉప ఎన్నిక




### 7న నోటిఫికేషన్, 14 దాకా నామినేషన్లు

**న్యూఢిల్లీ,అక్టోబరు 3:** దేశవ్యాప్తంగా ఆరురాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఏడు అసెంబ్లీస్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. వచ్చేనెల 3వ తేదీ పోలింగ్ జరుగుతుందని, నవంబరు ఆరవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలును విడుదలచేసింది. తూర్పు మహారాష్ట్రలోని అంధేరి, బీహార్‌లోని మోఖామా, గోపాల్ గంజ్, హర్యానాలో అదంపూర్, తెలంగాణలోని మునుగోడు, ఉత్తరప్రదేశ్‌లోని గోలా గోకర్నాథ్, ఒడిశాలోని ధామ్‌నగర్ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి.
వచ్చే శుక్రవారం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అవుతుంది. నామినేషన్ల దాఖలుకు ఈనెల 14వ తేదీచివరిరోజు కాగా పరిశీలన15 వతేదీ, ఉపసంహరణకు తుదిగడువు ఈనెల 17 తేదీలుగా ఉంటాయని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీనితో ఇపుడు ఆరురాష్ట్రాల్లోను ఉప ఎన్నికల వేడి పతాకస్థాయికి చేరింది. వివిధ రాజకీయ పక్షాలు బిజెపిని అడ్డుకునేందుకు ఐక్యకూటమిగా అవతరించి ఉప ఎన్నికలనుంచే తమ కట్టవ్యూహం అమలుకు సిద్ధం అవుతున్నాయి.

**ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడులో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డి.... అనంతరం బిజెపిలో చేరారు. ఇక్కడ బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తలపడుతున్నాయి. మూడు పార్టీలకు ఈ విజయం తప్పనిసరి కావడంతో బాగా ఫోకస్ పెట్టాయి. బిజెపి దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే బిజెపి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. దసరా తర్వాతి రోజు నుంచి మునుగోడుపై దండయాత్రకు కమలనాథులు సిద్ధమవుతున్నారు. 7వ తేదీ నుంచి మునుగోడుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఫోక్ చేయనున్నారు. ప్రతి నేత,ప్రతి ఇంటిని టచ్ చేసేలా ప్రచారానికి సంబంధించిన ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈనెల 7న మునుగోడులో అన్ని గ్రామాల్లో బిజెపి బైక్ యాత్రలు నిర్వహించనుంది. 10వ తేదీన బూత్ కమిటీ సభ్యులతో బండి సంజయ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరగనుంది. 189 గ్రామాల్లో జరగనున్న బైక్ యాత్రలో స్టీరింగ్ కమిటీ సభ్యులు, మండల ఇన్‌చార్జీలు,ఇతర ముఖ్యనేతలు పాల్గొననున్నారు.

# కార్మిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- భద్రతపాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు
- ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం
- ప్రభుత్వ పారిశ్రామిక, కార్మిక చట్టాన్ని అమలుచేయని పరిశ్రమలు సీజ్: సిఎం జగన్




**విజయవాడ, అక్టోబరు3, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కార్మిక భద్రతా చర్యలను సరిగ్గా పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించింది. కార్మిక విధానాన్ని విస్మరించిన పరిశ్రమలను సీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల వివిధ పరిశ్రమలో చోటు చేసుకున్న పరిణామాలను అధ్యయనం చేసి ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అమలుచేయని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది, ఆయా పరిశ్రమలను మూసివేయాల్సినసందర్భాలో అక్కడ పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నయం కల్పించే దిశలో ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలను అమలు చేస్తోంది. ఇందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం కల్పించే దిశలో ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమలో సేఫ్టీ మేథడ్స్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే అన్ని పరిశ్రమలో కచ్చితంగా కార్మిక భద్రతా చర్యలు పాటించాలని ప్రభుత్వం కీలకాదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం ఈ చర్యలను చేపట్టింది. సమాచార, ప్రజాసంబంధాల విభాగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి కార్మిక సంక్షేమంపై సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. కార్మిక,పారిశ్రామిక విభాగాలకు చెందిన అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణను కార్మిక శాఖ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్లు, కార్మిక శాఖలో ఉన్నతాధికారులు రాబట్టుకోవాలన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు. ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు. ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్న దానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.
కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు. ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారుఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించామన్నారు. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లాస్థాయి కమి ≫2

## తెలంగాణ సర్కార్‌కు రూ.3,800 కోట్ల జరిమానా

### మార్గదర్శకాలు పాటించడం లేదంటూ ఎన్‌జిటి ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ)లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. తాను ఇచ్చిన తీర్పును అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా భారీగా 3,800 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణలో గతంలో జారీ చేసిన మార్గదర్శకాలు, తీర్పులు అమలు చేయలేదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ హరిత ట్రైబ్యునల్ తప్పుపడుతూ 3,800 కోట్ల రూపాయల చొప్పున జరిమానా చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని రెండు నెలల్లో ప్రత్యేక అకౌంట్‌లో జమ చేయాలని ఆదేశించింది. తదుపరి వ్యర్థాల నిర్వహణకు సత్వర చర్యలు చేపట్టి వాటి పురోగతిని గూర్చి తెలియచేయాలనితెలిపింది. కాగా తెలంగాణలోని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయడం ≫2



### కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 62.35 కోట్లు |
| మరణాలు-65.50 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 2991 |
| మరణాలు - 8 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 73 |
| మృతులు -0 |

## 'సుప్రీం' ఆదేశాలమేరకే 'దసపల్లా'పై సర్కార్ నిర్ణయం



### అత్యున్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాల్సిందే

- తీర్పులన్నీ గత ప్రభుత్వాల హయాంలోనివే
- టిడిపి కార్యాలయం కూడా దసపల్లా భూముల్లోనిదే
- అసత్యకథనాలను తీవ్రంగా ఖండిస్తున్నా: వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 3, ప్రభాతవార్త:** దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఆ భూములపై టిడిపి అనుకూల పత్రికల్లో ప్రచురించిన అసత్య కథనాలను, ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దసపల్లా భూములవివాదంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలుచేయాల్సిన అనివార్య పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. దసపల్లా భూముల్లో మొత్తం 82 ఎకరాలకు సంబంధించిన వివాదంపై టిడిపి హయాంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అప్పటి అడ్వకేట్ జనరల్ సూచనలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దసపల్లా భూముల వివాదంపై వివిధ అప్పీళ్ల దశలు ముగిసిన అనంతరం డివిజన్ బెంచ్ ఆదేశాలను ఆమోదించడం జరిగిందన్నారు. దసపల్లా హిల్స్ సర్వే నెంబర్ 1197, 1196, 1028, 1027లోని భూములకు రాణి కమలాదేవిని యజమానిగా నిర్ధారిస్తూ భారత అత్యున్నత న్యాయ స్థానం తీర్పు చెప్పిందని వివరించారు.
ఆ మేరకు 2015 ఫిబ్రవరి 25న టిడిపి హయాంలోనే సుప్రీంకోర్టు అడ్వకేట్ జనరల్ వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసినట్టు వివరించారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలుచేయాల్సిందే తప్ప.. మరో మార్గం లేదన్నారు. ఆ మేరకు దసపల్లా భూములకు సంబంధించి హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలను ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు విజయసాయిరెడ్డి వివరించారు. అయితే... కొన్ని పత్రికలు... కొందరు వ్యక్తుల రాజకీయ, స్వార్థ ప్రయోజనాలను ≫2

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అభినందనీయం

### శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్



**తిరుమల,అక్టోబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులను ఆకట్టుకునేలా పుణ్యక్షేత్రం తిరుమలను, స్వామివారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏడవరోజు సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర గవర్నర్ హరిచందన్ కుటుంబసభ్యులతో తిరుమలకు చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆలయంలో గవర్నర్ దంపతులు తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వెంకన్నను దర్శించుకుని, ఆశీస్సులందుకున్నారు. అద్దాలమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి ప్రసాదాలను,చిత్ర పటాన్ని అందించారు.




సోమవారం నెల్లూరులో వెంకయ్య నాయుడు ఆత్మీయ అభినందోత్సవంలో ప్రసంగిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

## వెంకయ్య వ్యక్తిత్వం స్ఫూర్తిదాయకం

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడి ఆత్మీయ అభినందన సభలో స్పీకర్ ఓమ్ బిర్లా

- ట్రస్టు ఉచితంగా శిక్షణ, భోజనవసతి ఇవ్వడం విశేషమన్న స్పీకర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 3 ప్రభాతవార్త:** వెంకయ్యనాయుడు వ్యక్తిత్వం..మాతృభూమి పట్ల ఆయనకున్న అంకితభావం..అన్నింటినీ మించి పేద, అణగారిన వర్గాలకు సేవచేయాలన్న వారి అలుపెరుగని ఉత్సాహం ఆదర్శనీయమైనవని లోక్‌సభ స్పీకర్ ఓమ్‌బిర్లా పేర్కొన్నారు. సోమవారం నెల్లూరులోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడి ఆత్మీయ అభినందనసభకు స్పీకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేసినా వెంకయ్యనాయుడు తమదైన విలక్షణమార్గంలో ప్రజలకు దగ్గరగానే వున్నారన్నారు. తాను ఆయన మార్గదర్శకత్వం, సలహాలు, సూచనలను స్వాగతిస్తానని వెంకయ్యనాయుడు ఆలోచనల నుండి స్ఫూర్తిని పొందుతూనే వున్నానన్నారు. లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో ఆయన అందించిన సలహాలు- సూచనలు మరువలేనివన్న ఓమ్‌బిర్లా తర్వాత కాలంలో అవి తనకెంతో ఉపయోపడ్డాయన్నారు. ముప్పవరపు వెంకయ్యనాయుడు దశాబ్దాలుగా వేలాది మంది పార్టీ కార్యకర్తల జీవితాలను ప్రభావితం చేశారన్న ఆయన వారిని రాజకీయాలలో ఉన్నతమైన విలువలు కలిగివుండే నిజమైన వ్యక్తులుగా తీర్చిదిద్దారన్నారు.
వెంకయ్యనాయుడు దిశానిర్దేశంతో కొనసాగుతున్న స్వర్ణభారతిట్రస్ట్ ఎంతో ప్రత్యేకమైనదిగా పేర్కొన్న లోక్‌సభ స్పీకర్ ఉచిత శిక్షణ-ఉచిత భోజనవసతితో సాగే ట్రస్ట్ కార్యకలాపాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ట్రస్ట్ నిబద్ధత వెనుక వెంకయ్య నాయుడి దార్శనికత, అంకితభావం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయన్నారు. ట్రస్ట్‌లో నేడు ప్రారంభించిన డ్రోన్ పైలెట్‌శిక్షణా కార్యక్రమాన్ని ఒక ఉదాహరణగా తీసుకుంటే అది రైతులకేకాకుండా అన్ని రంగాలలో యువత ఉపాధి పొందేందుకు ఎంతో సహాయపడుతుందన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా వ్యవసాయరంగంలో ఎరువులు, పురుగుమందుల పరిమాణాన్ని చక్కగా వినియోగించుకోవచ్చన్న ఓమ్ బిర్లా ఇటువంటి సాంకేతిక వినియోగం వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పు ≫2

వార్త

మనుషుల మధ్య, మనుషుల కోసం
బతకడమే మంచితనం.
-లియోటాల్‌స్టాయ్

# క్రీడా విషాదం


వ్యక్తులపై, సంస్థలపై అభిమానం, ప్రేమానురాగాలు ఉండొచ్చు. కానీ అవి ఎప్పుడూ శృతిమించరాదు. అంతేకాదు తాము అభిమానించే వ్యక్తులే ఎప్పుడూ ఉన్నత శిఖరాల్లో ఉండాలని, విజయపథంలోనే నడవాలని వారి ప్రత్యర్థులు ఎల్లకాలం వెనుకవరుసలోనే ఉండాలని కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. కొన్ని సందర్భాల్లో కొందరు సినిమానటీనటుల, రాజకీయనేతల, క్రికెట్ క్రీడాకారుల అభిమానులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరమే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న శనివారం అర్థరాత్రి ఇండోనేషియాలో ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన సంఘటన అభ్యంతరకరమే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ప్రపంచ క్రీడాచరిత్రలోనే అత్యంత విషాదకర సంఘటనగా పేర్కొనవచ్చు. తాము అభిమానించే జట్టు పరాజయంపాలైందని, ఆగ్రావేశాలతో కొందరు ఆ జట్టు అభిమానులు సృష్టించిన బీభత్సం ఏకంగా నూట ఇరవైఐదు మంది ప్రాణాలను బలికొన్నది. ఇండోనేషియా ఫుట్‌బాల్ లీగ్‌లో భాగంగా శనివారం రాత్రి ఈస్ట్‌జావాలోని మలాన్ రెగెన్సీలోనే స్టేడియంలో చిరకాల ప్రత్యర్థులైన పెర్సీబాయ్ సురబాయ్, అరేమా జట్టు పోటీకి తలబడ్డాయి. అరేమా ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన జట్టు సురబాయ్ క్లబ్‌కు చెందిన పెర్సీబాయ్ జట్టు చేతిలో ఒక్క గోల్ తేడాతో పరాజయంపాలైంది. సొంత స్టేడియంలో గత ఇరవైమూడు ఏళ్ల చరిత్రలో ఎన్నడూలేని విధంగా తమ జట్టు ఎందుకు ఓడిపోయిందని అరేమాజట్టుకు చెందిన అభిమానులు ఒక్కసారిగా మైదానంలోకి చొచ్చుకువచ్చి నిర్వహకులను నిలదీయడంతో ఘర్షణ మొదలైంది. ప్రత్యర్థి జట్టుకు చెందిన అభిమానులపై భౌతికదాడులకు దిగారు. దీంతో ఇరుజట్ల అభిమానుల మధ్య ఘర్షణ పెద్దఎత్తున జరిగింది.ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని నియంత్రించడానికి ప్రయత్నించారు. ఇరువర్గాలను ఆ ప్రాంతం నుంచి పారద్రోలేందుకు లాఠీచార్జ్ చేశారు. అయినా అదుపులోకి రాకపోవడంతో భాష్పవాయువు ప్రయోగంచేశారు. చివరకు గాలిలోకి కాల్పులు జరపాల్సివచ్చింది. దీంతో భయాందోళనలు చెందిన స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు ప్రాణభయంతో బయటకు వెళ్లేందుకు పరుగులుతీశారు. దీంతో తొక్కిసలాట జరిగి వందల సంఖ్యలో గాయపడ్డారు.అక్కడికక్కడే ముప్పైనాలుగు మందికిపైగా ప్రాణాలు వదిలారు. మరో మూడువందల యాభై మందినిపైగా స్థానిక ఆస్పత్రికి తరలించారు.వారిలో తొంభైఒక్క మంది చికిత్సపొందుతూ చనిపోయారు. ఇక స్టేడియం బయట కూడా ఆందోళనలు కొనసాగాయి.వాటిని నియంత్రించడం ఒక దశలో పోలీసులకు కూడా సాధ్యంకాలేదు. పోలీసు వాహనాలకు నిప్పు అంటించి ధ్వంసం చేశారు. దాదాపు రెండు డజన్ల వాహనాలు అగ్నికి ఆహుతిఅయినట్లు పోలీసువర్గాలు చెబుతున్నాయి. ఈ దుర్ఘటన పట్ల ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితులు అదుపులోకి వచ్చేవరకు ఫుట్‌బాల్ స్టేడియంలో ఎలాంటి మ్యాచ్‌లు నిర్వహించరాదని ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు సూచించారు. మ్యాచ్ అనంతరం జరిగిన పరిణామాలపై సమగ్ర దర్యాప్తు చేయడానికి ప్రత్యేక బృందం అక్కడికి బయలు దేరింది. కేవలం తాము అభిమానించే జట్టు పరాజయంపాలైందనే ఆక్రోశంతో కొందరు అభిమానులు సృష్టించిన దారుణమిది. సంఘటనను అందరూ ఖండిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఖండనలు ఇవ్వడం, పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీలు ఇవ్వడం ఆ తర్వాత మరిచిపోవడం జరిగిపోతుంది. ఇలాంటి సంఘటనలు గతంలో ఎన్నో జరిగాయి. క్రీ.శ ఇరవైఏడులోనే మైదానాల్లో తొక్కిసలాటలు మొదలయ్యాయి. రోమ్ సమీపంలోనే ఫిడేనియాలో జరిగిన ప్రమాదంలో అప్పట్లో ఇరవైవేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. గ్లాడీటోరియల్ క్రీడల సందర్భంగా కొయ్యలతో నిర్మించిన థియేటర్ కూలి విషాదం చోటుచేసుకున్నది. క్రీ.శ 140 రోమ్‌లో చెక్కస్టాండ్ కూలి పదకొండువందల మంది చనిపోయారు.1964 మే24న పేరూర్‌లోని లైమా నగరంలో అర్జెంటీనా, పెరూమ్యాచ్ చివరి దశలో గోల్ వివాదాస్పదమైంది. దీనితో ఇప్పటిలాగానే పెరు అభిమానులు మైదానంలోకి దూసుకురావడంతో జరిగిన తొక్కిసలాటలో మూడువందల మందికిపైగా మరణించారు. స్కాట్ లాండ్‌లోని గ్లాస్‌గోవ్ నగరంలోని ఇబ్రాక్స్ మైదానంలో తొక్కిసలాటలో గోడకూలి ఇరవైఐదు మంది మరణించారు. అదే నగరంలోమళ్లీ ఒకసారి రేంజర్స్, కాస్టోన్ జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా జరిగిన ఘర్షణలో అరవైమందికిపైగా మృత్యువాతపడ్డారు. 1989 ఏప్రిల్ 15న హిల్స్‌బర్గ్ వేదికగా చివరి లివర్‌పూర్ నాటిగ్ హామ్ మధ్య జరిగిన ఫూట్‌బాల్ మ్యాచ్ సందర్భంగా ఆడిటోరియంలో పరిమితికి మించి అభిమానులు చొచ్చుకురావడంతో తొక్కిసలాట జరిగింది. వందమందికి పైగా మరణించారు. 2001 మే 9న ఘనా దేశం రాజధాని ఆఫ్రికాలో ఓహేనే డిజాన్ క్రీడామైదానంలో ప్రేక్షకులు చొచ్చుకొచ్చి చెప్పులు,బాటిళ్లు విసరడంతో జరిగిన తొక్కిసలాటలో దాదాపు నూటముప్పైమందికి పైగా మృత్యువాతపడ్డారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడా మైదానంలో అభిమాను లు చేస్తున్న ఈనిర్వాహకంతో విషాద సంఘటనలుచోటు చేసుకుంటున్నాయి. ఇందులో నిర్వాహకుల పాత్రకూడా ఉందనే ఆరోపణలను తోసిపుచ్చలేం.ప్రస్తుతం ఇండోనేషి యాలో జరిగిన ఫుట్‌బాల్ మైదానంలో కూడా పరిమితికి మించి ప్రేక్షకులను అనుమతించినట్లు ఆరోపణలున్నాయి. ఏదిఏమైనా అభిమానం ఉండడంలో తప్పులేదు. కానీ అది పరిధులు దాటి విశృంఖలనం చేస్తేనే ఇలాంటి దారుణాలు చోటు చేసుకుంటాయి. అమాయకులు బలైపోతుంటారు.

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దేదే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### కశ్మీర్ ప్రజలకు రక్షణ కరవు

జమ్ము-కాశ్మీర్‌లో సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకొని గత కొన్నివారాలుగా సాగుతున్న కిరాతక దాడులపరంపర తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజా సంఘటనలలో ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, ఇద్దరుచిన్నారులు ఉగ్రవాదుల తూటాలకు కిరాతకంగా బలయ్యారు. సరిహద్దుప్రాంతాల్లో భద్రతాబలగాలకు, తీవ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు అనుక్షణం కొనసాగుతున్నాయి. అటు పండిట్లు, ఇటు ముస్లింలు అనే తేడా లేకుండా సామాన్యజనం సమిధలవుతున్నారు. ఏక్షణాన ఏ వైపు నుంచి తూటా దూసుకొస్తోందోతెలియక ప్రాణాలు అరచేతిలోపెట్టుకొని కాశ్మీర్ ప్రజలుకాలం వెళ్లదీస్తున్నారు. కాశ్మీరు దివ్యంగా వెలిగిపోతోందన్న పాలకుల ప్రచారం కేవలం మిథ్య అని ఇటీవలి సంఘటనలతో తేలిపోయింది.కాశ్మీర్‌లో పరిస్థితులు చక్కబడ్డాయని, గతంలో వలస వెళ్లికాశ్మీరీ పండిట్లు తిరిగి వస్తే పునరావాసం కల్పిస్తామన్న కేంద్రం హామీతో ఇటీవల వందలాది పండిట్లు లోయకు తిరిగివచ్చారు. అయితే ఇటీవల వారినే లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాద దాడులు జరుగుతున్నా వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమయింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రత్యామ్నాయ ప్రణాళిక ఏది?

రాష్ట్రంలో ఇప్పటికీ 9 లక్షల ఎకరాల్లో ఎటువంటి పంటలు వేయలేదని,108మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయనీ ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. మరోవైపు అధికవర్షాలు, వరదలతో చాలా జిల్లాల్లో పంట నష్టం తీవ్రంగా ఉంది. ఈనేపథ్యంలో ప్రభుత్వం వద్ద ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక ఏమైనా ఉందా? రైతులను ఆదుకునేందుకు, నష్టపరిహారం, కొత్తగా పంటలు వేసుకోవడానికి ఏ పంటలు వేసుకోవాలి, వాటి విత్తనాలు సరఫరాపై ప్రభుత్వం మౌనంగా ఉంటే రైతులు వ్యవసాయం చేయలేరు. పాలకులు యుద్ధ ప్రాతిపదికన రైతులకు పూర్తిస్థాయిలో సహాయం అందించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పుస్తక పఠనం పెరగాలి

స్మార్ట్‌ఫోన్లు వచ్చినప్పటి నుంచి ప్రజలు దాదాపుగా పత్రికలూ, పుస్తకాలు చదవడం మానేశారు. ఏ సమాచారం అయినా క్షణాల్లో ఫోన్లలో లభ్యమవుతుండడంతో ఒంటరిగా ఫోన్లకే అతుక్కుపోతున్నారు. రోజూ ఉదయం కాఫీ తాగుతూ దినపత్రికలు చదవడంలో ఉన్నమాధుర్యాన్ని ఆస్వాదించలేక పోతున్నారు. ఇప్పటికైనా మేల్కొని వారానికి ఒక్కసారి అయినా గ్రంథాలయానికి వెళ్లి వివిధ పత్రికలూ పుస్తకాలు చవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### వన్యప్రాణులకు వాహన గండం

అటవీ ప్రాంతంలోని రహదారుల్లో అతివేగంగా నడిపే వాహనాలతో వన్యప్రాణులు మృత్యువాతపడడం లేదా గాయాల పాలవడం జరుగుతున్నాయి. కొన్ని ప్రాణులు వేటగాళ్ల చేతిలో చనిపోతుంటే మరికొన్ని ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నాయి. అతివేగంతో వెళుతున్న వాహనాలు ఢీకొని నోరులేని మూగజీవాలు మృతి చెందుతున్నాయి. అటవీ ప్రాంతంలో ఉండే పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వాహనాల్లో వస్తున్నవారు ఆ రహదారి మార్గంపై సరైన అవగాహన లేకపోవడంతో తరచూ ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటువంటి ప్రమాదాలలోఎక్కువగా చుక్కలు, దుప్పులు, నెమళ్లు మరణిస్తున్నాయి. అటవీ మార్గంలోని ఘాట్ రహదారులపై పరిమిత వేగంతో వాహనాలు నడిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళలందరికీ బతుకమ్మచీరలు ఇవ్వాలి

ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులు కలిగిన కుటుంబంలోని 18 సంవత్సరాలపైబడి వయస్సు కలిగిన మహిళలందరికీ బతుకమ్మ పండుగ కానుకగా చీరలు పంచుతుంది. తెల్లరేషన్ కార్డు కలిగి లేనటువంటి, మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులు,తెలంగాణ ఆడపడుచులుకారా?బయటి రాష్ట్రం వారిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని అనుకోవాల్సి వస్తుంది. కుటుంబ ఆదాయాన్ని బట్టి బతుకమ్మ కానుకగా చీరలు పంచడం సరైన విధానం కాదని, తెలంగాణ ఆడపడుచులందరికీ ఈ పథకాన్ని అమలుపరిచి గౌరవించాలి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పాలకులు మహిళలందరిని,ప్రజలను అందరిని సమదృష్టితో చూడటం లేదు అని భావించడానికి ఇదొకఉదాహరణ. ఇప్పటికైనాతెలంగాణ రాష్ట్రపాలకులు ఓట్లరాజకీయం మాని రాష్ట్రంలోని మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి.

-మునిగడప రామాచారి, భద్రాచలం

### మంత్రి పదవి నుంచి తొలగించాలి

రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు అమరావతే రాజధాని కావాలనేది చొక్కాలు పట్టుకోమని ప్రజలను బహిరంగంగా రెచ్చగొడుతున్నారు. ఈ విధమైన రెచ్చగొట్టే ప్రకటనల ద్వారా మంత్రి హింసను ప్రేరేపిస్తున్నారు. ఆయన ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేశారో అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేయడం ద్వారా ఆమంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత కోల్పోయారు.రాష్ట్ర గవర్నర్ వారిని వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించి తన రాజ్యాంగధర్మాన్ని, కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్వేచ్ఛ చాలా బాధ్యతాయుతమైనది

వండిన అభూత కల్పన వార్తా వంటకం మీద వారే అభిప్రాయాలు, సమీక్షలు, చర్చలు కొనసాగిస్తారు. ఆ చర్చలను ఆధారం చేసుకుని రాజకీయ నాయకుల సమర్థింపులు, ఖండనలు. అవి మర్నాడు మళ్లీ బ్యానర్ ఐటమ్‌లుగా మొదటి పేజీలోను, టాప్ బ్రేకింగులుగాను, టాప్ బ్రేకింగ్ చర్చలలోను దర్శనమిస్తాయి. వాటిని ఆధారం చేసుకుని మళ్లీ సమీక్షలు చర్చలు. ఇలా అనంతంగా కొనసాగుతుంటాయి. ఇలా ప్రజల్లో అయోమయాన్ని గందరగోళాన్ని సృష్టిస్తుంటారు. రేటింగుల కోసం ఏవేవో వింతపోకడలు, విచిత్ర విన్యాసాలు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు చాలా తెలివైన వారు. అంతా గమనిస్తుంటారు. కాబట్టి చిత్రవిచిత్ర వింత పోకడలు ప్రదర్శించే వారు వారి ధోరణిని మార్చుకోవాలి. లేకపోతే ప్రజల దృష్టిలో చులకనవుతారు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతారు.



రమాప్రసాద్ ఆదిభట్ల

ప్రభుత్వం లేని పత్రికలు (ప్రెస్ విదౌడ్ గవర్నమెంట్), పత్రికలు లేని ప్రభుత్వం (గవర్నమెంట్ విదౌట్ ప్రెస్) ఈ రెండింటిలో మీరు దేనిని కోరుకుంటారు అని మన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారిని ఓసారి ప్రశ్నించేరు. ప్రభుత్వం లేని పత్రికలనే (ప్రెస్ విదౌట్ గవర్నమెంట్) నేను కోరుకుంటాను అని జావాబిచ్చేరట నెహ్రూజీ. ఇదీ ప్రజాస్వామ్యస్ఫూర్తి. అంటే ప్రజాస్వామ్యాన్ని ఇష్టపడే, కాంక్షించే ప్రజాస్వామ్యవాదుల ఆలోచనా ధోరణికి నెహ్రూజీ సమాధానం అద్దంపడుతుంది. ప్రజాస్వామ్య అసలు స్వారూపాన్ని ఆవిష్కరింపచేస్తుంది. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్రను, గొప్పతనాన్ని, అవసరాన్ని, అవశ్యకతను పత్రికా స్వేచ్ఛను చెప్పకనే చెబుతుంది. భావ ప్రకటనా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం మనకు ప్రసాదించిన హక్కు. అయితే ఆ హక్కుని ఓ పద్ధతిలో, హేతుబద్ధంగా, నిర్మాణాత్మకంగా పొందాలి. మరొకరి స్వేచ్ఛకు, గౌరవానికి భంగం కలగని రీతిన ఉపయోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడేదిగా వాడుకోవాలి. స్వేచ్ఛకు బరితెగింపునకు తేడా ఉంది. స్వేచ్ఛ దురుద్దేశ పూరితం కాకూడదు. స్వేచ్ఛ అనేది స్వార్థ పూరిత ఆలోచనా విధంగా ఉండకూడదు.విధ్వంసానికి దారులు తీయకూడదు. సమాజ హితానికి దోహదపడాలి. సమాజ విచ్ఛిత్తికి కారణం కాకూడదు. సమాజం వర్గాలుగా, మతాలుగా, కులాలుగా చీలిపోయేందుకు ఆజ్యంపోయకూడదు.మనోభావాలు దెబ్బతినే విధంగా విద్వేషాలు రగలించకూడదు.ప్రజలను రెచ్చగొట్టకూడదు. స్వేచ్ఛ పత్రికా స్వేచ్ఛ అనేవి జాతి జాగరుకతతో కూడుకున్నవి. బాధ్యతాయుతమైనవి. స్వచ్ఛతతో కూడిఉండాలి. విశాల ప్రజా ప్రయోజనహితంగాఉండాలి. రాష్ట్రం లేక దేశం సమైక్యతను సమగ్రతను రక్షించే విధంగా స్వేచ్ఛ అనేది కొనసాగాలి.నిజానికి స్వేచ్ఛకు విశృంఖలత్వానికి మధ్య ఓ సన్నని చిన్నగీత ఉంటుంది. ఆ గీతను ఎవరికి వారే గుర్తించాలి. గుర్తుంచుకోవాలి. ఆ సన్నని గీతను దాటకుండా ఎవరికి వారు నియంత్రణ పాటించాలి. సంయమనం పాటించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లు తుంది.ప్రజాస్వామ్యం పది కాలాలపాటు నిలబడుతుంది. అలాంటి బాధ్యతాయుతమైన స్వేచ్ఛ



ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అవుతుంది. ప్రజాస్వామ్య పునాదులను గట్టిపరుస్తుంది.ప్రజాస్వామ్యానికి అందాన్ని తెస్తుంది. ప్రజాస్వామ్య సుగంధాన్ని పదికాలాలపాటు ప్రజలకుపంచుతుంది. పత్రికలు,పత్రికాస్వేచ్ఛ అనిస్థూలంగా ఆనాడు చెప్పినా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రాధాన్యత బాగా పెరిగిపోయిన ఈ రోజుల్లో పత్రికా స్వేచ్ఛ అనే దానిని మీడియా స్వేచ్ఛగా పరిగణించాలి. మీడియా స్వేచ్ఛ అనేది వైద్యుని చేతిలో ఉన్న కత్తెర లాంటిది. వైద్యుని చేతిలోని కత్తెరను, అదను చూసి అనారోగ్యాన్ని తొలగించడానికి వైద్యులకు ఇవ్వబడింది. ఆసత్యాన్ని ఆ వైద్యుడు గుర్తెరగాలి. కత్తెరను ఎప్పుడు,ఎక్కడ, ఏవిధంగా ఉపయోగించాలో అనే విజ్ఞానం, విజ్ఞత, హితం, ఇంగితం, నేర్పు,ఓర్పు, మెళకువ, కత్తెరను పట్టిన వైద్యుడికి ఉండాలి.లేకపోతే వైద్యుని చేతిలోని కత్తెర మరణానికి దారితీయిస్తుంది. అశాంతికి బీజం వేసి అల్లకల్లోలానికి కారణమవుతుంది. ఫలితంగా సమాజం కకావికలమవుతుంది. మీడియా స్వేచ్ఛ కూడా అంతే. చిత్రవిచిత్ర వింత పోకడలతో, విపరీత ధోరణులకు పోయినట్లయితే, సమాజ విచ్ఛిన్నానికి హేతువు అవుతుంది. రాజ్యాంగం మనకు హక్కులనే కాదు బాధ్యతలనూ నిర్దేశించింది. అయితే మనం హక్కుల కోసమే ఆలోచిస్తున్నాం. అవసరమైతే ఆ హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు కూడా చేస్తున్నాం. అలా చేయడం తప్పు అని కూడా అనలేం. అయితే బాధ్యతలో? కర్తవ్యాల్లో మనం ఆలోచన చేస్తున్నామా? ఆచరణలో పెడుతున్నామా? అప్పుడు చట్టాలు రాజ్యాంగాలు గురుతుకు రావా? ఈ నేపథ్యంలో వింత పోకడలు పోతున్న కొన్ని మీడియా సంస్థల ప్రస్తుత పరిస్థితిని ఓసారి చూద్దాం. కొన్ని పత్రికలకు, ఛానెళ్లకు సొంత ఎజెండాలు ఉన్నాయనేది బహిరంగ రహస్యమే. తమ వారిని ఆకాశానికి ఎత్తేస్తారు. ప్రత్యర్థులను పాతాళానికి నొక్కేసే ప్రయత్నాలు చేస్తారు. వార్తలోని నిజం తెలియాలంటే కనీసం మూడోనాలుగో పత్రికలు, మరో మూడు నాలుగు వివిధ రకాలకు చెందిన ఛానెళ్లు చదవాల్సిందే. చూడాల్సిందే. వార్తను వారే వండి వారుస్తారు. వండిన అభూత కల్పన వార్తా వంటకం మీద వారే అభిప్రాయాలు, సమీక్షలు, చర్చలు కొనసాగిస్తారు. ఆ చర్చలను ఆధారం చేసుకుని రాజకీయ నాయకుల సమర్థింపులు ఖండనలు. అవి మర్నాడు మళ్లీ బ్యానర్ ఐటమ్‌లుగా మొదటి పేజీలోను, టాప్ బ్రేకింగులుగాను, టాప్ బ్రేకింగ్ చర్చలలోను దర్శనమిస్తాయి. వాటిని ఆధారం చేసుకుని మళ్లీ సమీక్షలుచర్చలు. ఇలా అనంతంగా కొనసాగుతుంటాయి. ఇలా ప్రజల్లో అయోమయాన్ని గందరగోళాన్ని సృష్టిస్తుంటారు. రేటింగుల కోసం ఏవేవో వింతపోకడలు, విచిత్ర విన్యాసాలు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు చాలా తెలివైన వారు. అంతా గమనిస్తుంటారు. కాబట్టి చిత్ర విచిత్ర వింత పోకడలు ప్రదర్శించే వారు వారి ధోరణిని మార్చుకోవాలి. లేకపోతే ప్రజల దృష్టిలో చులకనవుతారు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతారు. ●

# అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం!



డాక్టర్ ఏనుగొండ నాగరాజు నాయుడు

రాజకీయ స్థిరత్వం ఉండాలన్న సామాజిక రుగ్మతలు పోవాలన్నా స్థానిక వనరుల ద్వారా ఉత్పత్తులను ఉద్యోగితను పెంపొందించి తద్వారా సంతులితవృద్ధి లేదా అన్ని ప్రాంతాల సమృద్ధి నిరంతరం వృద్ధిగా జరగాలంటే ప్రభుత్వమే ఆర్థిక అభివృద్ధి వ్యూహాలను రూపొందించి అధికార వికేంద్రీకరణతో ఆర్థిక కార్యకలాపాలు చేపట్టడం ద్వారా సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఒన పొరుగున ఉన్న చైనా ఈ అధికారిక వికేంద్రీకరణ వ్యూహాన్ని చేపట్టడంద్వారా నేడు ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఉంది. ఆ దేశ జనాభా ప్రపంచ జనాభాలో 20శాతం ఉన్నప్పటికీ వ్యవసాయ భూమి కేవలం 10 శాతంఉన్నప్పటికీ ప్రపంచ వ్యవసాయ ఉత్పత్తులలో 25 శాతం తన వాటాగా ఉత్పత్తి చేయగలిగింది. చైనా సౌరశక్తిలో ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా ఉంది. వివిధ పారిశ్రామిక వస్తూ ఉత్పత్తులను చేయడంలో ప్రపంచంలో అగ్రగామి దేశంగాఉంది. దీనికి కారణం అన్ని ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా చైనా ఆర్థిక అభివృద్ధిని చేపట్టింది. కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం ద్వారా వాటి అభివృద్ధి జరగకపోవడం వలన ఆర్థిక కేంద్రీకరణ భవిష్యత్తులో ప్రమాదమే కాకుండా ఒక స్థాయిలో అభివృద్ధి నిలిచిపోతుంది. అందువలన అధికార వికేంద్రీకరణ అభివృద్ధి వికేంద్రీకరణ రెండూ ఒక చెట్టుకు పూసిన పువ్వులే. అధికారం ఎక్కడ ఉంటుందో అక్కడే అభివృద్ధి ఉంటుందనేది వాస్తవం. అందువల్ల అధికార వికేంద్రీకరణ సమస్యను కేంద్ర ప్రభుత్వం కాకుండా రాష్ట్రాలకు వదిలేస్తే వాళ్ల రాజధానులు వెనుకబడిన ప్రాంతాలలో ఒకటో రెండో అంతకన్నా ఎక్కువ ఏర్పాటు చేసుకొని ఆర్థిక అభివృద్ధి ప్రక్రియను చేపట్టడం వాళ్ల ముందున్న కర్తవ్యం. పరిపాలనా సౌలభ్యం రీత్యారాష్ట్రాలు రాజధానులను ఏర్పాటు చేసుకొని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని చేసుకోవచ్చు. అప్పుడే ప్రాంతాల మధ్య ఆర్థిక సామాజిక అసమానతలు ఉండవు. పారిశ్రామికీకరణ రీత్యా నీటిపారుదల సౌకర్యాల రీత్యా విద్యావైద్యసౌకర్యాల రీత్యా అసమానతలు ప్రతి రాష్ట్రంలోనూ తాండవిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం వలన అసంతులిత వృద్ధి ప్రాంతాల మధ్య తారతమ్యాలు ఒక సమస్యగా ఉంది. సహజసిద్ధంగా ఉండే భోగౌళిక నైసర్గిక పరిస్థితుల రీత్యా ప్రాంతాలకు అనుకూలించే విధానం కొన్నింటికి ప్రతికూలంగా సహజ వనరులు ఉంటాయి. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికద్వారా పెట్టుబడులు మళ్లించడం ద్వారా అధికార వికేంద్రీకరణ ద్వారా వెనుకబడిన ప్రాంతాలకు సరైన ప్రాధాన్యత నిచ్చి అన్నిరంగాల అభివృద్ధికి కృషి చేస్తే గాని సంతులిత వృద్ధి సాధ్యంకాదు. అలా చేయాలంటే ప్రభుత్వ



యంత్రాంగం పరిపాలనా వ్యవస్థలో ఉండాలి. అవిలేకపోతే అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించి అమలు చేసేవారు ఉండరు. ప్రాంతాల మధ్య వైషమ్యాలు దారితీసి రాష్ట్రాలకు రాష్ట్రాలే విడిపోవడం జరిగింది. పాలకులు ప్రభుత్వాలు మేము వ్యాపారం, ఉత్పత్తులను, పెట్టుబడులు గానీ చేసేవాళ్లం కాదని అన్ని పెట్టుబడిదారులే చూసుకుంటారు అంటే అసంతులిత వృద్ధి తప్పదు. సంతులిత వృద్ధి సాధించాలంటే సామాజిక ఆర్థిక శ్రేయస్సు ను పెంపొందించాలంటే ప్రభుత్వ యంత్రాంగమే పాలకులే ఆ పనిచేయగలరు.పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వాలు రూపొందించి తదనుగుణంగా ఉత్పత్తులు చేయాలని పెట్టుబడిదారులకు అప్పగిస్తే వారికి కావల్సిన సహాయ సహకారాలు అందించగలిగితే అప్పుడే వారు అభిలషణీయ స్థాయిలో ఉత్పత్తిని ఉద్యోగితను కల్పించి సమతుల్య అభివృద్ధిని సాధిస్తారు. ప్రభుత్వ సహాయసహకారాలు పెట్టుబడిదారులకు కల్పించేటప్పుడు సంతులిత ప్రాంతీయ అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రాంతాల మధ్య అసమానతలు పోయేవిధంగా అభివృద్ధి వ్యూహాన్ని రూపొందించాలి.ఇది ప్రభుత్వ పాలనా యంత్రాంగం పర్యవేక్షణలో జరగాలి. లేనియెడల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రం రెండు ముక్కలు అయినట్టుగా ప్రాంతాల మధ్య విద్వేషాలు ఉంటాయి. నవ్య ఆంధ్రప్రదేశ్‌లోనైనా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని పాటించడంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి జరిగే విధంగా వనరులపంపిణీ అవస్థాపన సౌకర్యాలు అభివృద్ధి ఒక్క మాటలో చెప్పాలంటే ఆర్థికాభివృద్ధి అంతా ప్రణాళికా బద్ధంగా అధికార వికేంద్రీకరణతో జరగాలి. ఉదాహరణకు రాష్ట్రంలో నేడు త్యాగాల సీమపై సీతకన్ను మంచిది కాదు. రాయలసీమ రాజధానిని పోగొట్టుకుని రగులుతున్నది. ఈ సీమలో 30 లక్షల హెక్టార్ల సాగుభూమిగాను కేవలం 5.6లక్షల హెక్టార్లకు మాత్రమే నీటి వసతి కల్పించారు. రాయలసీమ జలరాజకీయ సీమగా మారింది. శ్రీబాగ్ ఒప్పందం ఉల్లంఘించారు. కృష్ణా-పెన్నా ప్రాజెక్టును వ్యతిరేకించారు. తుంగభద్ర కృశించిపోతున్నది. అపారమైన ఖనిజసంపద ఉన్న సీమలో పరిశ్రమలకు కరవైంది. అదే విధంగా వెనుకబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. అభివృద్ధి అంతా ఒకే ప్రాంతంలో కేంద్రీకరణ జరగడం వలన సంపద కొంత మంది చేతుల్లో ఉంటే రాష్ట్ర రాజకీయాలు వాళ్లే చేస్తుంటే మరలా నవ్య ఆంధ్రప్రదేశ్ కూడా మరోసారి రాష్ట్ర విభజన జరుగుతుందనడంతో సందేహపడన వసరం లేదు. అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన నేటి యుగంలో రాజధాని పేరిట అభివృద్ధి ఇతరత్రా సౌకర్యాలు ఒకేచోట కేంద్రీకరించాలి అనుకోవడం పొరపాటు అవుతుంది. హైదరాబాద్‌ను అన్ని ప్రాంతాల వారి నిధులతో అభివృద్ధి పరిచి నేడు వదులుకోవలసి వచ్చింది. అభివృద్ధి కేంద్రీకరణతో వచ్చిన సమస్య ఇది. ఈ సమస్య భవిష్యత్తులో లేకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధి అధికార వికేంద్రీకరణ ద్వారా చైనాలో లాగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని చేపట్టాలి. ●

# దళారులకు వరంగా మారుతున్న ఉపాధి హామీ!

మానిక్

ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని గట్టెక్కించిన మాజీ ప్రధాని పి.వి నరసింహా రావు ప్రభుత్వం తొలిసారిఉపాధి హామీ పథకాన్ని ప్రతిపాదించింది. అప్పట్లో ఆర్థిక మంత్రిగా ఉన్నటువంటి మన్మోహన్ సింగ్‌ప్రధాని అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక వలసబాట పట్టకుండా కనీసం 100 రోజులు పని కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని 2005లో యుపిఏ ప్రభుత్వ హయాంలో చట్టంచేశారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సాగే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పర్యవేక్షిస్తాయి. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో గ్రామీణ ప్రజల జీవనోపాధి గురించి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ఉపాధి హామీ పథకం ఒక ప్రత్యేకమైనదిగా చెప్పవచ్చు. ఈ చట్టం అమలు అయిన కొద్దికాలంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రతిష్టాత్మకమైన సామాజిక భద్రత ప్రజా పనుల కార్యక్రమంగా గుర్తింపు రావడమే కాకుండా భారతదేశంలో 75నుంచి 80 శాతం తెలంగాణ రాష్ట్రంలో 61.12 శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై ఉన్నటువంటి పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి కరువు కాటకాల్లోను గ్రామీణ వ్యవస్థకు జీవం పోసిలక్షలాది మంది నైపుణ్యం లేని కూలీలతోపాటు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడుతున్న అనేక మంది నిరుద్యోగ యువతకు సైతం బాసటగా నిలుస్తోంది ఉపాధి హామీ పథకం.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పల్లెలను పట్టణాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చేపడుతున్న పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, భూగర్భజలాలను పెంచడానికి ఇంకుడు గుంతల నిర్మాణం, సిసిరోడ్లు, వైకుంఠధామాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్లు, చెరువులు,కుంటలలో పూడికతీత,నర్సరీలు, కంపోస్టు తయారీ, పంచాయతీ భవన నిర్మాణాలు, ధాన్యం ఆరబోసే కల్లాలతోపాటు పల్లెలు పచ్చ బడాలి ప్రకృతి పులకించాలి తెలంగాణలో సిరులపంట పండాలి ప్రతి ఒక్క రైతన్న తలెత్తుకుని గర్వంగా బతకాలి. ఇదంతా జరగాలంటే పచ్చదనాన్ని పెంచడం ఒక్కటే మార్గం అని 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33శాతానికి పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమానికి హరిత హారంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణకు సైతం ఉపాధి హామీ నిధులతోనే చేపడుతున్నారు. వీటితోపాటు ముఖ్యంగా దేశానికి అన్నంపెట్టే రైతులు వ్యవసాయంలో విత్తనాలు వేసేటప్పటి నుంచి దుక్కి దున్నడానికి, కలుపు తీయడానికి, గట్లు ఎత్తడానికి మొక్కలు నాటడానికి,రసాయనిక ఎరువులకు చివరికి పంట చేతికివచ్చే వరకు కూడా కూలీలు అవసరం. దీంతో రైతులకు పంటనుంచి వచ్చే ఆదాయం కంటే అప్పులే తడిసి మోపెడవుతున్న పరిస్థితులలో గణనీయంగా పెరుగుతున్న పెట్టుబడులతో మద్దతు ధరలేక నష్టాల పాలవుతున్న సందర్భంలో ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయరంగానికి అనుసంధానం చేయాలనే డిమాండ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై వెల్లువెత్తుతున్న తరుణంలో ఈపథకాన్ని ప్రభుత్వాలు మరింత పటిష్టం చేయాల్సిఉంది పోగ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. తెలంగాణ




రాష్ట్రంలో 2018-19లో 132 కోట్లు, 2019-2020లో 217 కోట్లు, 2020-2021లో 198 కోట్లు,2021-2022 ఆర్థిక సంవత్సరంలో నవంబరు నాటికి 91 కోట్ల రూపాయలు ఖర్చుకాకుండా మిగిలిపోయాయి. సరిపడా నిధులు ఉన్నప్పటికీ పారదర్శకంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని స్పష్టంగా అర్థం అవుతుంది.పని చేయనటువంటి వారిపేరు పై పని చేసినట్టు తప్పుడు లెక్కలు చూపుతూ క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది అయినటువంటి కొంత మంది సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడుతున్నారు.ఇది అనేక సందర్భాల్లో రుజువైనా మాట విదితమే కానీ గత సంవత్సరం క్రితం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మూకుమ్మడి దీక్షలకు దిగిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించి ఉపాది. హామీ పథకం అమలు బాధ్యతలను గ్రామ కార్యదర్శులకు అప్పగించడంతో తీవ్రపనిభారం పెరిగి అనేకమంది గ్రామపంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలనుసైతం స్వచ్ఛందం వదిలిపెట్టడమే కాకుండా పనిభారం తగ్గించాలంటు అధికారులను, సంబంధిత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిని విన్నవించిన సందర్భాలు కళ్లముందు ఉన్నా సాక్ష్యాలుగా చెప్పక తప్పదు. పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగ్గించాలంటూ ప్రతిపక్ష పార్టీల నుంచి ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తు న్న నేపథ్యంలో మరోవైపు ఉపాధి హామీ పథకం అమలులో ఫీల్డ్ అసిస్టెంట్లపాత్ర ఎంతకీలకమైందో నిశితంగా గమనిస్తూవచ్చిన తెలంగాణ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యంకోసం పాత పదిజిల్లాలను అదనంగా మరో 23నూతన జిల్లాలతోపాటు కొత్తగా 123 మండలాలు కూడా ఏర్పాటు చేసింది.త్వరలో మరో 13మండలాల ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వం చెప్పడం స్వాగతించాల్సిన విషయమే కానీ ఇప్పటివరకు ఇదివరకే ఉన్న పాత మండలాలలో అధికారుల కొరత వెంటాడుతుంది.మళ్ల కొత్తగా ఏర్పాటు చేసినటువంటి మండలాలలో ఉపాధిహామీ పథకంతో పాటు గ్రామీణాభివృద్ధిలో చేపట్టే పలు రకాల పనులను పర్యవేక్షించడానికి అత్యంత కీలకమైన అదనపు కార్యక్రమ అధికారి(ఎపిఒ) ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన క్షేత్రస్థాయిసిబ్బందిపై పర్యవేక్షణకరవై వందలకోట్ల రూపాయల ప్రజాధనం వృధాఅయిపోతుంది. 2020-2021 సంవత్సరంలో దేశం మొత్తంలో 974.87 కోట్ల నిధులు దుర్వినియోగమైతే అందులో తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 86.98కోట్లు కాగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను కలిపితే ఇది సుమారు769.37 కోట్లుగాతేలింది.దేశంలో దుర్వినియోగమైన నిధుల్లో ఈనాలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 80 శాతం ఉన్నట్లు పార్లమెంటరీ స్థాయిసంఘం పరిశీలనలో వెల్లడైంది. 2021-2022ఆర్థిక సంవత్సరంలో ఏకంగా150కోట్ల రూపాయలు దుర్వినియోగమైనట్లు సిబ్బందికొరత ఉండడంవల్ల సరైనపర్యవేక్షణ లేకపోవడంవల్లఉపాధిహామీ పథకంలోభారీగా అవినీతి జరుగుతుందని కేంద్రగ్రామీణాభివృద్ధిశాఖ పరిశీలనబృందం పేర్కొంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించాలి. ●



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త


## ఘనంగా అమ్మవారి మూలనక్షత్రం పూజ



కొత్తపేట అక్టోబర్ 3(ప్రభాత వార్త): దేవీ నవరాత్రులు సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో భక్తులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో కిటకిటలాడుతున్నాయి. నవరాత్రులలో భాగంగా అమ్మవారి మూల నక్షత్రం పుజులు ఘనంగా నిర్వహించారు. మందపల్లి గ్రామం మాజీ సర్పంచ్ శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీచైర్మన్ చింతం విజయ కృషమోహన్ రావు,మహాలక్ష్మిమాణిక్యం .మందపల్లిలో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారికి ప్రతి సంవత్సరం మూలనక్షత్రం రోజున అమ్మవారికి ఆనవాయితీగా చీర,రవిక ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఈ ఏడాది కూడా ఇవ్వడం జరిగిందని, అందరిపై అమ్మవారు ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.


## దేవిప్యమానం దుర్గమ్మ దివ్య రూపం



శంఖవరం అక్టోబర్ 3 ప్రభాతవార్త : మండలంలోని సీతయ్యమ్మ పేట పంచాయతీ పరిధిలో గల దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది దుర్గాష్టమి కావడంతో అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు ఆలయ వ్యవస్థకు ధర్మకర్త తులసి గుర్రప్ప కుమారులు తులసి ఆనందరావు తులసి సాత్విక్ దంపతులచే దుర్గమ్మ అవతారం కావడంతో తెల్లవారుజామున ఆలయంలో సహస్రం అష్టోత్తర పూజలు నిర్వహించారు ఆలయ పూజారి సతీష్ కుమార్ శర్మ ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దుర్గాదేవి రూపంలో సుందరంగా అలంకరించారు అమ్మవారి అలంకారం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో కోదండ రాము సత్యం అడపా సత్తిబాబు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు దసరా విజయదశమి దసరా శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డా. కె. మాధవీలత..



రాజమహేంద్రవరం అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో : జగజ్జని, లోక పావని జగన్మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ జిల్లా ప్రజలకు కలుగ జేయాలని.. పాడి పంటలు, సుఖ సంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియ చేస్తూ, ఆకాంక్ష వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది అగ్రగామిగా నిలవాలని కోరుకుంటూన్నానని తెలిపారు.

## దుర్గమ్మగా దర్శనమిచ్చిన విజయ కనకదుర్గ

శంఖవరం అక్టోబర్ 2 ప్రభాతవార్త : భక్తుల కోరిన కోర్కెలు తీర్చే విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు కనకదుర్గ గా భక్తులు కు దర్శనమిచ్చారు మండలంలోని కత్తిపూడి లో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి నీ ఆలయ పురోహితులు ద్వివేదుల నాని దివేదుల జగన్నాథం శర్మలు సుందరంగా అలంకరించి భక్తులు కు దర్శనం కల్పించారు ఆలయ నిర్వాహకులు గౌతు అర్జు బాబు కమిటీ సభ్యులు చే తెల్లవారుజామున సహస్రనామ పూజ అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు శరన్నవరాత్రుల్లో చివరి మూడు రోజులు అత్యంత విశిష్టమని కావడంతో సోమవారం భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గౌతు అర్జీ బాబు మాట్లాడుతూ శుక్రవారం నాడు శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో భారీ




అన్నదానం నిర్వహిస్తామని భక్తులందరూ పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గౌతు నాగు కొప్పిశెట్టి బాబులు పెనకా సతీష్ ఒరుగంటి సత్యం మారేళ్ల అబుజ్జున్ ఓరుగంటి బుజ్జి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

## రైతులందరకీ వేలిముద్రలుతప్పనిసరి - మండలవ్యవసాయ అదికారి అశోక్

కాజులూరు ,అక్టోబర్3(ప్రభాతవార్త): ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరూ తప్పనిసరిగా వేలిముద్రలు వేయాలని( ఇ కేవైసి)మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ తెలిపారు .ఈమేరకు సోమవారం కాజులూరు మండలపరిదిలో పల్లిపాలెం, కోలంక కుయ్యేరు, కాజులూరు ,గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా పల్లిపాలెంలో వ్యవసాయాధికారి అశోక్ మాట్లాడుతూ కాజులూరు మండలం లోని పందొమ్మిది వేల ఎకరాలకు గాను పదిహేడు వేల మంది రైతులు ఖాతాలు ఉన్నాయని వీటికి సంబంధించి ఇప్పటివరకు ఈక్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు. మంగళవారం నుండి ఈ నెల పదవ తేదీ వరకు ఈక్రాప్ నమోదు చేయించుకున్న రైతులందరూ తప్పనిసరిగా రైతుభరోసా కేంద్రం లలో



వేలి ముద్రలు వేయడం గానీ లేకపోతే ఈక్రాప్ నమోదు లో నమోదు చేసిన మొబైల్ నెంబర్కు వచ్చే ఓ టి పి నెంబర్ తెలియజేసినట్లయితే ఈకేవైసీ చేయడం జరుగుతుందన్నారు .రైతులందరూ త్వరితగతిన ఈకేవైసీ చేసుకున్నట్లయితే భవిష్యత్తులో వ్యవసాయ శాఖ అమలు చేసే పథకాల్లో ఇబ్బందులు ఉ ండవని ఎఓ అశోక్ తెలియజేసారు .

## గొందేసి పూర్ణచంద్ర రెడ్డి చిరస్మరణీయుడు


### ప్రారంభోత్సవంలో పలువురు మంత్రులు , ఎమ్మెల్యేలు, ప్రముఖులు

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబర్ 3, ప్రభాతవార్త: ప్రజల పక్షాన నిలబడి, పేదల కోసం అహర్నిశలు పనిచేసిన వారే చరిత్రలో స్థిర స్థాయిగా నిలుస్తారని, ఆ కోవకు చెందిన వారే గొందేసి పూర్ణచంద్రారెడ్డి అని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ లు పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం బాలాజీ పేట వద్ద పూర్ణ చంద్ర రెడ్డి 83వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంస్య విగ్రహావిష్కరణ, బస్సు షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు , రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, డిసిసిబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, రుడ చైర్పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జక్కంపూడి గణేష్, పంతం కొండలరావు, పాల్గొన్నారు. సందర్భంగా మంత్రులు తానేటి వనిత చేతుల మీదుగా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. బస్ షెల్టర్ ను మంత్రి చెల్లిబోయిన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభా వేదికలో ప్రసంగించారు. మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ గొందేసి పూర్ణ చంద్ర రెడ్డి మంచి సేవా తత్పరులని కొనియాడారు. మహోన్నత వ్యక్తి అని, హాయ్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం తనయుడు శ్రీనివాసరెడ్డి ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిరసున్నారన్నారు. మంత్రి చెల్లిబోయిన మాట్లాడుతూ ప్రజా జీవితంలో వచ్చిన వారికి



ప్రధానంగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం తెలుసునన్నారు. అందుకు ఉదాహరణ గోందేసి పూర్ణచంద్ర రెడ్డి అని, ఆయన జీవితమే అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. పిల్లి సుభాష్ . జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ గోందేసి పూర్ణ చంద్ర రెడ్డి తో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. రామ్మోహన్ రావు తో కలిసి ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఎమ్మెల్యేలు మాట్లాడారు. అనంతరం గొందేసి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు, వికలాంగులకు , వితంతువులకు, రెండు లక్షల ఆర్థిక సహాయం అందించారు. పేద మహిళలకు చీరలు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొందేసి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ కోఆర్డినేటర్ శ్రీ గాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం నగర అధ్యక్షులు నందేపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం తహసీల్దార్ గా డివిఎన్ అనిల్ కుమార్ శర్మ బాధ్యతలు స్వీకారం.



ఆత్రేయపురం, అక్టోబర్ 3(ప్రభాత వార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల తాసిల్దార్ గా డివిఎన్ అనిల్ కుమార్ శర్మ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన అయినవిల్లి మండలం నుంచి ఆత్రేయపురం మండల ఇన్చార్జి తాసిల్దార్ గా నియమితులయ్యారు. అలాగే ఇంతవరకు తాసిల్దార్ గా పనిచేసిన డి రామకృష్ణ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. కాగా డి రామకృష్ణ ఆత్రేయపురం మండలంలో తాసిల్దార్ గా ప్రభుత్వ అధికారిగా రోల్ మోడల్ గా చెప్పుకోవచ్చు. ఆయన కాలంలో ఈ మండలంలో అనేక రెవెన్యూ సమస్యలను సజావుగా పరిష్కరించి, వివాదరహితునిగా పేరుగాంచారు. కార్యాలయాన్ని తనదైన శైలిలో చక్కటి వాతావరణం లో నడిపారు. క్రింది స్థాయి సిబ్బందితో సఖ్యతతో మెలి గారు. కాగా నూతనంగా తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన డివిఎన్ అనిల్ కుమార్ శర్మ సతీసమేతంగా కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించారు. ఈయనకు ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, పాల ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు , ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బందిరామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మన్యం భాను, మెర్ల వెంకటేశ్వరరావు, ఎపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం స్వామిని దర్శించిన అనంతరంపలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పరిశుభ్రతపై తపాలం శాఖ ఆధ్వర్యంలో ప్రచారము

కాజులూరు,అక్టోబర్3(ప్రభాతవార్త): భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో ఫిట్ ఇండియా ఫ్రీడమ్ కార్య క్రమములో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈమేరకు సోమవారం ఏర్పాటు చేసిన ప్లాగ్ రన్ కార్యక్రమాన్ని రామచంద్ర పురం సబ్ డివిజనల్ ఇనస్పెక్టర్ ఎం.లక్షణకుమార్,రామచంద్రపురం హెడ్ పోస్ట్ మాస్టర్ కె.విఠల్ నాధ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్మణకుమార్ మాట్లాడుతూ పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.విఠల్ నాధ్ మాట్లాడుతూ అందరూ క్రీడాస్ఫూర్తి కలిగే ఉండాలని అందరినీ ఉత్తేజనరుస్తూ ముందుకు తీసుకొని వెళ్లాన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం హెడ్ పోస్టాపీసు సిబ్బంది ఓల్డు టౌన్, ద్రాక్షారామం మరియు చెల్లూరు పోస్టాపీసుల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## కోనసీమ బాసరలో ఘనంగా పూజలు

కొత్తపేట అక్టోబర్ 3 ప్రభాతవార్త : మండలంలో బిళ్లకుర్రు గ్రామంలోశ్రీచక్ర సహిత సరస్వతీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తస్వరూపులు దేవకీనందన స్వామి కోనసీమ ప్రాంతం బిళ్లకుర్రు గ్రామంలో స్థిరపడగా కొల్హాపూర్ గ్రామంలో జన్మించారు. లోకానుగ్రహం కోసం ఆశ్రమంలో శ్రీచక్ర సహిత సరస్వతీదేవిని ప్రతిష్ఠించారు. ప్రతీ ఏటా వందలాది మంది ఈ ఆలయానికి వచ్చి అక్షరాబ్యాసం చేస్తారు. పుస్తకాలు అమ్మవారి వద్ద ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఈ అలయంలోనే అక్షరాబ్యాసం చేశారని, ఆలయ నిర్మాణం కూడా ఇప్పటిదికాదని దేవతలు నిర్మించినట్లు గ్రామస్థులు ఇప్పటికీ గొప్పగా చెప్పుకుంటారు. బిళ్లకుర్రు సత్యవరపు కుటుంబీకులు సామూహిక సరస్వతీ కుంకుమార్చనలో పాల్గొనగా అత్యంత వైభవంగా అమ్మవారి నవరాత్రి నిర్వహిస్తూన్నారు.




## రమణారావుకు మహాత్మా గాంధీ ప్రశంసా పురస్కారం

అమలాపురం,అక్టోబరు3ప్రభాతవార్త : సామాజిక సేవ, విద్య,వైద్య, వ్యాపార,సినీ కళా రంగాలలో నిష్ణాతులైన పలువురు ప్రముఖులకు అందించే మహాత్మా గాంధీ ప్రశంసా పురస్కారాన్ని గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్,వైసిపి యువజన నాయకుడు చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన కుంచే రమణారావు అందుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ ఫిలింనగర్ తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హాలులో గిఫ్ట్ ఫౌండేషన్, ఈఫిల్ లైఫ్ సొసైటి సంస్థలు నిర్వహించిన కార్యక్రమంలో సినీ నిర్మాతలు తమ్మారెడ్డి భరద్వాజ,ఆర్. కృష్ణవేణి,సినీ దర్శకుడు,నటుడు రామ్ రావిపల్లి లు రమణారావును సత్కరించి మహాత్మా గాంధీ ప్రశంసా పురస్కారాన్ని అందజేశారు.



## భక్తి శ్రద్ధలతోసహస్ర కుంకుమార్చన

కోరుకొండ అక్టోబర్3( ప్రభాతవార్త) కొండ మండలంలో దేవీనవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని బొల్లెద్దుపాలెం గ్రామంలో గొలుగులమ్మ ఆలయ కమిటీ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో 40 మంది జంటలతో సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ కార్యక్రమానికి అర్చక స్వామి జ్యోశుల భగవాన్ శర్మ మంత్రోచ్చారణతో సామూహిక సహస్ర కుంకుమార్చన సోమవారం ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రులలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమంనిర్వహించినట్లు భగవాన్ శర్మ తెలియజేశారు. గతపది సంవత్సరాలుగా ఈ ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను గ్రామస్తులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. లోకకళ్యాణం కోసం గ్రామ ప్రజల సహకారంతో ప్రతియేటా పూజలు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురిమెళ్ల వెంకట రామకృష్ణ (బుజ్జి), పుప్పాల చంద్రరావు (తమ్ముడు తాత), పులగం వీరబాబు, పలువురు భవానీ భక్తులు 40 మంది దంపతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మంత్ర ముగ్ధులను చేసిన శ్యామ్ జాదుగర్ ఇంద్రజాల ప్రదర్శన

రావులపాలెం, అక్టోబరు 03 (ప్రభాతవార్త) : అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురం లో దేవి నవరాత్రులు సందర్భంగా ఆదివారం రాత్రి ప్రపంచం ప్రఖ్యాత ఇంద్రజాలికుడు శ్యామ్ జాదుగర్ ఇచ్చిన ఇంద్రజాల ప్రదర్శన వీక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ముందుగా ఖాళీ అట్ట పెట్టినుంచి ప్రత్యక్షమైన శ్యామ్ అమ్మాయిని గాలిలో లేపడం,యువకుడిని అట్ట పెట్టిలో పెట్టి కత్తులతో పొడవడం, యువకుడి నెత్తి, చేతులను మంట పెట్టి ఒకేసారి బ్రెడ్ ఆమ్లెట్, టీ కాయడం, చిన్న డబ్బా నుండి పెద్ద బుట్ట బొమ్మలు,జాతీయ జెండా తీయడం, కళ్ళకు గంతలు కట్టుకుని పెద్ద కత్తి తో మరియు పెద్ద సుత్తి తో చేసిన విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.




## ఆదిత్యలో ఘనంగా నవదుర్గా హోమం సామూహిక అష్టలక్ష్మీ పూజ

గండేపల్లి అక్టోబర్ 3 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల సరస్వతి దేవి నిలయం నందు నిర్వహిస్తున్న శరన్నవరాత్రులు లలో సోమవారం దుర్గాదేవి అవతారం సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి లక్ష్మీరాజ్యం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ,అమ్మవారికి విశేష అభిషేకములు,నవ దుర్గా హోమం, సామూహికఅష్టలక్ష్మీకుంకుమార్చనలు,సామూహిక కుంకుమార్చనలు, సహస్ర పుష్పార్చన, నక్షత్ర హారతి, నీరాజన మంత్రపుష్పాలు ప్రసాద వితరణ జరిపారు.ఆదిత్య విద్యా సంస్థల కు చెందిన వివిధ విభాగాల డైరెక్టర్ లు ఆదిత్య సిబ్బంది పాల్గొన్నారు.




## అక్రమంగా మద్యం తరలింపులో పట్టుబడ్డ వాహనాలు వేలం

రాయవరం అక్టోబర్ 3,ప్రభాత వార్త : అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడి. ఎస్?ఈబీ అధికారులు సీజ్? చేసిన వాహనాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం మండల కేంద్రమైన రాయవరంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ లో ఈ నెల 6తేదీన ఉదయం 10 గంటలకు రెండు మోటార్ సైకిళ్లకు వేలం నిర్వహించనున్నట్లు ఇన్చార్జ్ స్టేషన్ హౌస్ అధికారి శేఖర్ బాబు తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనడానికి ముందుగా ఎస్ ఏ బి పోలీస్ స్టేషన్ లో రూ.2,000 దరావత్తు చెల్లించి, ఆధార్ కార్డు జిరాక్స్ జతపరిసి పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ వేలంలో దక్కించుకున్న వాహనములపై అదనంగా 18% జిఎస్టి టాక్స్ చెల్లించవలసి ఉంటుందని తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.అక్రమంగా మద్యం తరలించినా.. వారికి సహకరించినా.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వారిపై క్రిమినల్? కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్‌ను అమలు చేస్తామని తెలిపారు. వాహనములు వేలం పాటలో పాల్గొనదలచినవారు. మరిన్ని వివరములు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ హౌస్ రాయవరం వారి కార్యాలయం సంప్రదించగలరు.



## ఎలిమెంటరీ పాఠశాలకు వెళ్ళే రోడ్డు పునఃనిర్మించాలి

మామిడికుదురు. అక్టోబర్03 ప్రభాతవార్త : నగరం గ్రామంలో వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల రోడ్డును పునఃనిర్మించాలని కోరుతూ స్థానికుడైన ఇలియాస్ హుస్సేన్ తో పాటు పలువురు గ్రామస్తులు ఆదివారం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ జాలెం రమణ కుమారి,కార్యదర్శి తాడి ఏసుబాబులకు వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎలిమెంటరీ పాఠశాల ఎదురుగా నీరు నిల్వ ఉండి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా ముస్లిం



## మారుమూల గిరిజన గ్రామాల్లో విద్యుత్ సమస్యను పట్టించుకోని అధికారులు

రాజవొమ్మంగి, అక్టోబరు 3, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలంలో వర్షం వస్తే విద్యుత్ లేక చీకట్లోనే 6 గిరిజన గ్రామాలకు చెందిన గిరిజన కుటుంబాల వారమంతా భయపడుతూ ఉంటున్నారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మండల సర్పంచుల సమైఖ్య ఉపాధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ప్రభాతవార్తకు తెలిపారు. గత మూడు రోజులుగా విద్యుత్ వచ్చి వెంటనే పోతుందని అన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఉన్న ట్రాన్స్ కో సబ్ స్టేషన్ నుండి 11 కె.వి.విద్యుత్ లైన్ ద్వారా 35 కి.మీ విద్యుత్ సరఫరా అయిన తరువాత చేరుతోంది. విద్యుత్ లేకపోతే చీకట్లోనే ఉండాలి. కిరోసిన్ లేక పోతే కనీస వెలుగు కోసం కిరోసిన్ కూడా లేదు. జి.సి.సి ద్వారా గతంలో కిరోసిన్ ఇచ్చే పద్ధతి కొనసాగేది. వాతంగి పంచాయతీ బట్టావారివీధి నుండి సింగిల్ లైన్ లో లోదొడ్డి పంచాయతీలో గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతోంది. వాతంగి పంచాయతీ కొమరాపురం నుండి జంగిల్ క్లీయరెన్స్ పనులు చేయాలి. దీనివల్ల వాతంగి, లోదొడ్డి 9 గ్రామాల్లో విద్యుత్ అంతరాయం., లో ఓల్టేజీ సమస్య కొంతవరకూ తీరుతుంది. వాతంగి, లోదొడ్డి సచివాలయాల్లో గ్రేడ్.2 లైన్ మెన్లు లేరు. 11 కె.వి.విద్యుత్ లైన్ అటవీ మార్గం గుండా వెళుతుంది. జంగిల్ క్లీయరెన్స్ పనులు చేయలేదని రామారావు అన్నారు. వంచంగి, మారేడుబాక పరిధిలో వంచంగి సచివాలయ గ్రేడ్.2 లైన్ మెన్ లేరు. సబ్ స్టేషన్ లో ముగ్గురు షిఫ్ట్ లైన్ మెన్లు కాకుండా 20 మంది ఉద్యోగులు ఉన్నారు. విద్యుత్ సమస్యను తీరడంలేదు. విద్యుత్ బకాయిలు కూడా రూ.30 లక్షలు పైనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించడంలో బాటు బకాయిలు వసూలు చేస్తే సంస్థ ఆదాయం కూడా సమకూరుతుంది. రత్నాలపేట...మంగంపాడు గ్రామాలు మధ్య 11 కె.వి విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని ఎన్నిసార్లు పిర్యాదు చేసి అధికారులు పట్టించుకోలేదని మారేడుబాక సర్పంచ్ తొంటా అదిరాజు తెలిపారు..




## అమ్మవార్లకు కుంకుమ పూజలు...చండీ హోమం..

అంబాజీపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త : దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా అంబాజీపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల వద్ద సోమవారం వేకువ జామునుండి మహిళలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. మాచవరం గ్రామదేవతలు శ్రీ ఇటికాలమ్మ, మహాలక్ష్మమ్మ వారి ఆలయం వద్ద గాయత్రి ఉపాసకులు సుసర్ల బుజ్జి బ్రహ్మత్వంలో చండీ హోమం నిర్వహించారు. శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో శ్యామలాంబకు సుమారు 200 మంది మహిళలు లక్ష కుంకుమార్చన చేపట్టారు. మాచవరం పక్షులు రావిచెట్టు వద్ద శ్రీరాంనగర్ లోను, గంగలకుర్రు పెదగరువు, గంగలకుర్రు అగ్రహారం, అంబాజీపేట పశువుల సంత మార్కెట్ వద్ద ఉన్న శ్రీ విజయకనకదుర్గ అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ శ్రీ రాజరాజేశ్వరిదేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దవీధిలో ఉన్న బేతాళ స్వామి ఆలయంలోను శ్రీ విజయ బేతాళుడికి, కె.పెదపూడి శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.



## శ్రీ పీఠంలో మహంకాళి అవతారంలో ఐశ్వర్యాంబిక అమ్మవారు

కాకినాడ రూరల్ , అక్టోబర్ 3 (ప్రభాతవార్త) : శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామి పరిపూర్ణానంద స్వామీజీ ప్రతిష్టించిన కాకినాడ శ్రీ పీఠంలో ఐశ్వర్యాంబిక అమ్మవారు మహంకాళి రూపంలో ఏడవ రోజు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రశాంతంగా చల్లని చూపులతో అందరినీ ఆశీర్వదించే అమ్మవారు ఉగ్రరూపంలో కనబడడంతో భక్తులు తన్మయత్వం చెంది సంబరమాశ్చర్యాలకు గురి అయ్యారు. మహంకాళి అవతారం లో ఐశ్వర్యాంబిక అమ్మవారిని చూడ్డానికి వేలాదిగా భక్తులు పోటెత్తారు. భగలాముఖి యాగం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .ఉజ్జయిని నుండి వచ్చిన వేద పండితులు యాగాన్ని నిర్వహించారు 8వ రోజు మంగళవారం అమ్మవారు మహాలక్ష్మి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



## ఉప్పలపాడు లో ఘనంగా గణపతి చండీ హోమం

గండేపల్లి అక్టోబర్ 3 (ప్రభాతవార్త): దేవీ నవరాత్రులు పర్వదినాలను పురస్కరించుకొని గండేపల్లి మండలం ఉప్పలపాడు లో వేద పండితులు చింతా ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో తమటం నాగేంద్ర దంపతులు గణపతి హోమం, చండీ హోమం నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య భవానీ భక్తులు నామస్మరణలతో ప్రాంగణం అంతా మారుమ్రోగింది. గ్రామంలో ప్రతీ ఒక్కరు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశ్యంతో హోమాలు నిర్వహించడం జరిగిందని నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భవానీ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వరద బాధిత కుటుంబాలకు వి. ఆర్. పురం ఫ్రెండ్స్ గ్రూప్ చేయుత

వి ఆర్ పురం, అక్టోబర్ 3, ప్రభాతవార్త : వాళ్ళందరూ ఇక్కడ పుట్టి పెరిగిన వాళ్ళే..కానీ ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇతర ప్రాంతాల్లో వుండిపోయారు. వారు పుట్టిన ఊరును గోదావరి వరద ముంచేసింది. వారి స్నేహితులు, బంధువులు గోదావర్ వరదలకు సర్వం కోల్పోయారు. ఆప్తుల కష్టాలను చూసి స్నేహితులు చలించి పోయారు. తమ వంతుగా సాయం చెయ్యాలని భావించారు. ఆలోచన వచ్చిందే తడువుగా, వి ఆర్ పురం ఫ్రెండ్స్ గ్రూప్ ద్వారా కొంత సొమ్ము ఎవరికి వారు స్వచ్ఛందంగా ప్రకటించారు. ఇక ఆలస్యం చెయ్యకుండా సోమవారం తమ కన్నతల్లి లాంటి ఉన్న ఊరు వి. ఆర్. పురం చేరుకున్నారు. వడ్డిగూడెం, ధర్మ తాళ్ళ గూడెం. వడ్డీగూడెం కాలనీ. అంబేత్కర్ కాలనీ. రాజీవ్ గాంధీ సెంటర్. డొంక వీది. బీసీ కాలనీ. పెట్ట వీది మొత్తం కలియ తిరిగారు. 2000 కుటుంబాలకు బట్టలు, ఇతరాత్ర వసస్త్రాలు సాయం అందించారు. వీరికి గతంలో రేఖపల్లి వైద్యధికారిగా పనిచేసి, ప్రస్తుతం భద్రాచలం పట్టణంలో నిఖిత ఆసుపత్రి నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులు, తెరాస రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకటరావు సైతం భారీ గా చేయూత నిచ్చారు. మాతృభూమి పై మమకారం చూపిన వారిలో ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు కోటి.వెంకన్న, గబ్బర్, అమీర్, రేవు రాంబాబు, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, కడుపు వెంకన్న, డిస్కో గమానియల్ కుమార్, పింకీ సత్యవాస్, కాగితపు వెంకన్న తదితరులున్నారు.



## కనకదుర్గమ్మ గుడి వద్ద వైభవంగా సహస్ర దీపాలంకరణ

రౌతులపూడి, అక్టోబర్ 3( ప్రభాత వార్త): మండలంలోనిములగపూడి మెయిన్ రోడ్ లో ఉన్న కనకదుర్గ ఆలయం వద్ద దేవి నవరాత్రుల్లో భాగంగా సోమవారం సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. దుర్గాష్టమి తిదిన కనకదుర్గమ్మ అలంకరణ లో అమ్మవారిని అలంకరించి వేద పండితులు వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలో గ్రామస్తులు, భవానిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సహస్ర దీపాలంకరణలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు దీపాలంకరణకు ప్రమిదలు, నూనె, ఒత్తులు అందజేశారు. అనంతరం సరస్వతీ దేవి అలంకరణలో పూజలు చేసిన పుస్తకాలు,పెన్నులను విద్యార్థులకు సర్పంచ్ తమరాలసత్యనారాయణ, గ్రామ పెద్దలు, పంపిణీ చేశారు.



# త్యాగధనుల మొఖోల్లో చిరునవ్వులు చూడటమే సిఎం జగన్ ప్రధాన లక్ష్యం - ఎం ఎల్ ఎ నాగులపల్లి ధనలక్ష్మి

వి ఆర్ పురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న, త్యాగధనుల మొఖాల్లో చిరునవ్వులు చూడటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధాన లక్ష్యమని, రంపచోడవరం శాసన సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి స్పష్టం చేశారు. రేఖపల్లి మినీ గురుకుల పాఠశాల మైదానంలో, తహసీల్దార్ ఎన్. శ్రీధర్ అధ్యక్షతన పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధనలక్ష్మి, రాష్ట్ర ఎస్ టి కమీషన్ సభ్యులు చిచ్చడి మురళీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకొని, గాంధీజీ చిత్ర పటానికి ఎం ఎల్ ఎ ధనలక్ష్మి, ఎస్ టి కమీషన్ సభ్యులు చిచ్చడి మురళి ఇతర ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో మండలంలోని సీతంపేట, శ్రీరామగిరి, చొక్కనపల్లి, కల్తునూరు, జీడిగుప్ప, ములకపల్లి గ్రామాలకు చెందిన గిరిజనేతర కుటుంభాల వారికి, ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, తాడ్వాయి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కాలనీల పట్టాలను నిర్వాసిత లబ్ధిదారులకు అందించారు.



**మా సమస్యలు పరిష్కరించేవరకు తరలించవద్దు......**

పోలవరం ప్రాజక్ట్ కోసం సర్వం త్యాగం చేసిన మా సమస్యలన్ని తీర్చే వరకు తమను పునరావాస కేంద్రాలకు తరలించవద్దని, ఈ సంధర్భంగా నిర్వాసితులు ఎం ఎల్ ఎ ధనలక్ష్మి ని బాదత్రప్త వృదయంతో కోరారు. డీకేటి పట్టాలకు పరిహారం, కటాఫ్ తేది నాటికి 18. సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, సర్వేలన్ని పూర్తైన తరువాత ఇటీవల మరణించిన పిడిఎఫ్ కుటుంబాల వారికి మృతుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని ఇవ్వాలని వారు ఎం ఎల్ ఎ కి విజ్ఞప్తి చేశారు. దీని పై స్పందించిన ధనలక్ష్మి మాట్లాడారు. నిర్వాసితులకు దక్కవల్సిన ప్రతీ పరిహారాన్ని అందించెందుకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విషయంలో ఎవరికి అనుమానాలు, అపోహాలు, ఆందోళనలు అక్కరలేదన్నారు.

**పునరావాన కేంద్రాల్లో నకల సౌకర్యాలు కల్పించాకే తరలింపు - ఎం ఎల్ ఎ**

తాడ్వాయిలోని పునరావాస కాలనీల్లో, ప్రస్తుతం మీ గ్రామాల్లో ఉన్న ప్రతీ సౌకర్యానికి భిన్నంగా అదనపు సౌకర్యాలు కల్పించాకే, ఇక్కడి నుండి నిర్వాసితులను తరలిస్తామని, ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందనవసరం లేదని ఎం ఎల్ ఎ ధనలక్ష్మి బాదితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఫణీంద్ర, ఎంపిపి కారం లక్ష్మి, జడ్ పి టి సి వాళ్ల రంగారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు, ఎస్ సి, ఎస్ టి మానటరింగ్ విజిలెన్స్ ఎటపాక డివిజన్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలు, సర్పంచులు పూనెం సరోజిని, పులి సంతోష్ కుమార్, పిట్టా రామారావు, ఎం పి టి సి లు బంధం విజయలక్ష్మి, వాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, వడ్డాణపు శారద, మార్కెట్ కమిటీ సభ్యులు మాచర్ల గంగయ్య, శ్రీరామగిరి దేవస్తానం చైర్మెన్ రేవు బాలరాజు, వైకాపా మండల కన్వినర్ పొడిఎం గోపాల్, నాయకులు మామిడి వెంకటరమణ, చీమల కాంతారావు, ముత్యాల గౌతం, బొడ్డు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, చింతూరు, కూనవరం, వి. ఆర్. పురం మండలాల వైకాప నేతలు, కార్యాకర్తలు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



రావులపాలెం, అక్టోబరు 03 (ప్రభాతవార్త) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం సింగిదాసు చంద్రరావు (65) ఈతకోటలోని శ్రీ వీర నారాయణ రైసు మిల్లులో కూలిగా పని చేస్తుంటాడు. ఆదివారం రాత్రి పని ముగించుకుని సైకిల్ పై ఇంటికి వెళ్తూ నెక్కంటి సీఫుడ్స్ సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా తణుకు వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీకొట్టింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటి తెలిపారు.

# పందుల దాడికి పంట తోటలు ధ్వంసం



అంబాజీపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త : కొబ్బరి, అరటి తోటల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులు పంటలకు అపార నష్టం కలిగించాయి. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని అంబాజీపేటలో 66 కొబ్బరి మొక్కలను పందులు వెళ్లతో పెకలించి రూ.30వేల వరకు నష్టం కలిగించాయని బాధిత రైతు సుంకర రాజా ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అరటి తోటల్లోను పందులు విచ్చలవిడిగా తిరుగుతూ నష్టం కలిగిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పందుల వల్ల లక్షల్లో నష్టాలపాలవుతున్నామని, వీటిని పూర్తి స్థాయిలో అరికట్టాలని, లేకుంటే పంటల సాగు చేయలేమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల క్రితం పంచాయతీ అధికారులు, సర్పంచ్ ఆధ్వర్యంలో పందులను పట్టే వాళ్లతో సుమారు 60 పందులను పట్టించినా, మరుసటి రోజు నుంచే మరిన్ని ఎక్కువ పందులు వ్యవసాయ పొలాలు, గ్రామవీధుల్లో తిరుగుతూ కనిపించాయి. పంచాయతీ అధికారులు మరొకసారి పందులను వేటాడించి దూర ప్రాంతాలకు తరలించాలని రైతులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు. పందులను పట్టే సమయంలో రైతులు, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని, పందుల జాడను పందులు పట్టే వాళ్ళకి తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్ కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పందులను పట్టించే కార్యక్రమాన్ని మరొకసారి చేపడతామని తెలిపారు.

# దళితశక్తి జగన్ వెంటే -వైసీపీ ఎస్సి సెల్ అధ్యక్షుడు జూపూడి.

కాకినాడ సిటీ, అక్టోబర్ 3,(ప్రభాతవార్త) : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతోందని దళితులందరూ ముఖ్యమంత్రి జగన్ వెంటే ఉంటారనీ,వైసీపీ ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు,సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ పేర్కొన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్న క్రమంలో జగన్ పరిపాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు.రూ.1లక్ష72వేలకోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాలకు అందిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఈ 75 సంవత్సరాలు కాలంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఫలాలను అందిస్తున్నారన్నారు.ప్రజలు కట్టిన పన్నుల సొమ్మును తిరిగి ప్రజలకే అందిస్తున్నారని, అణగారిన, పేద వర్గాల ప్రజలు, మహిళలకు సమ న్యాయం చేస్తున్నారన్నారు. ఉనికి కోసం తెదేపా, జనసేన, బీజేపీ విమర్శలు చేస్తున్నారన్నారు. ఏపీలో జగన్ నాయకత్వం వర్ధిల్లాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. జగనన్న ఆలోచన విధానంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు.కుల మత,రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో 98.44శాతం అమలు చేశారని,సామాజిక న్యాయం జరగాలంటే ఖచ్చితంగా పేదవర్గాల ఉన్నతితోనే సాధ్యమని బలంగా నమ్మే వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు.లాక్ డౌన్ లో వలస కార్మికులను ఆదరించి వారిని సొంత ఊళ్లకు పంపారన్నారు. మూడు రాజధానుల విధానానికి



ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనిపై ముఖ్య కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.అప్పు లేని ప్రభుత్వాలు దేశంలోనే లేవని, రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పులిచ్చేందుకే ఆర్బీఐ, ప్రపంచ బ్యాంకులు ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి 175సీట్లు గ్యారంటీగా వస్తాయని అన్నారు. కొద్ది మొత్తంలో సీట్లు వస్తే తీసుకునేందుకు జగన్ సిద్ధంగా లేరన్నారు.జగన్ లాంటి ముఖ్యమంత్రులు, ప్రధానులు లేని కారణంగా దేశం ఇంకా వెనకబడిన దేశాల బాటలోనే ఉండిపోయిందన్నారు. జగన్ ఆలోచనలు ముందుకు తీసుకువెళ్లేందుకు దళిత శక్తి కృషి చేస్తోందని,అందులో భాగంగానే రాష్ట్ర పర్యటనలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బచ్చుల కామేశ్వరరావు, జంగా గగారిన్,బీమా రావు, అధిక సంఖ్యలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొండవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ

యు.కొత్తపల్లి ప్రభాత వార్త: కొండవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ప్రధానోపాధ్యాయులు సోమవారం తెలిపారు. నాడు నేడు పనుల్లో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించుకొనుటకు ఉపయోగించే సుమారు 250 సెంట్రింగ్ రేకులను గుర్తు తెలియని దుండగులు అపహరణ చేసినట్లు తెలిపారు. దీనిపైకొత్తపల్లి పోలీస్ స్టేషన్లోనాడు నేడు పనులు నిర్వహించే కాంట్రాక్టర్ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు



# పిల్లలు ఆటపాటలతో పాటు విద్యలో రాణించాలి

కోరుకొండ అక్టోబర్ 3( ప్రభాతవార్త) పిల్లలు ఆటపాటలతో పాటు విద్యలో కూడా రాణించాలని ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిడమర్తి సత్తిరాజు పేర్కొన్నారు. శరన్నవరాత్రి కార్యక్రమంలో భాగంగా కోరుకొండ మండలం బుచ్చింపేట గ్రామంలో దేవి అమ్మవారిని నెలకొల్పారని సరస్వతి రూపంతోమూల నక్షత్రాన్నిపురస్కరించుకొని పిల్లలకు విద్యాభ్యాసంలో రాణించాలనే సదుద్దేశంతో తమ వంతు సహకారంగా పుస్తకాలను పెన్నులను పంపిణీ చేస్తున్నమన్నారు. అలాగే అమ్మవారి ఆలయ పూజలలో పాల్గొన్నభక్తులకు అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రసాదాన్ని రప్పించి ప్రసాద వితరణ చేసామన్నారు. పిల్లల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే అంశాలలో ఎక్కువగా పాల్గొనేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని కోరారు. దైవ శక్తి అనేది ఉంటే ఎంతటి విపత్కర పరిస్థితులనైనా దూరం పెడుతుందని, శ్రీ శక్తి అనేదిఅపూర్వకమైనదని, శ్రీ శక్తి ఎక్కడ ఉంటుందో అక్కడ ఎలాంటి భయంకరమైన పరిస్థితులైన జయించవచ్చని సూచించారు.దానికి నిదర్శనమే ఇటీవల కాలంలో రెండు సంవత్సరాలు ప్రపంచాన్ని



కుదిపేసిన కరోన మహమ్మారి అని తెలిపారు. తొలితగా ఎన్. ఎస్ .ఆర్ .పౌండేషన్ వ్యవస్థాపకులు నిడమర్తి సత్యరాజు చేతుల మీదుగా పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. అలాగే వైజాగ్ నుండి విచ్చేసిన జె.సి.ఐ,జెసి వెంకటేష్ సప్పగాట్లు, (సి.ఇ.ఓ ఎలక్ట్రోప్రో) అధ్యక్షులు,జెఎఫ్ఎస్ అరవింద్ బండారు, జెసిఐ వాల్టేయిర్,జెసి జి శాంతి ప్రియ, అధ్యక్షులు, జెసిఐ వైజాగ్ ఫెమీఫోవర్ (నిజమైనఎస్టేట్) బి బాలకృష్ణ రియల్ ఎస్టేట్, అలాగే గ్రామస్తులు పిల్లలు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# మన్యంలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరూ మృతి

రంపచోడవరం అక్టోబర్ 3 ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పెద్దాడ గ్రామం వద్ద బైక్ పై వెళ్తున్న వ్యక్తులపై లారీ బలంగా ఢీకొట్టడం వల్ల ఇద్దరూ వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి మృతులు రంపచోడవరం మండలం లో గల వేముల కొండ పంచాయతీ కి చెందిన ఆనెంపల్లి గ్రామానికి చెందినవారు గా గుర్తించటం జరిగింది. వీరి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది బైక్ ను డి కొట్టిన లారీ అక్కడ నుండి తప్పించుకొని వెళ్లగా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ దగ్గర పట్టుకున్నట్టు సమాచారం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



# ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



అయినవిల్లి ,అక్టోబర్ 3 ( ప్రభాత వార్త ) : రాష్ట్రంలో ప్రతి ఇంటికీ వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తొత్తరమూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు , డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తక్షణమే పరిష్కార దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేసేందుకు ప్రతి ఇంటికి తిరిగి , వారికి అందిన పథకాలను వివరించేందుకు , ప్రజలకు అందని సేవల గురించి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రతి జిల్లాకు సిఎం మానిటరింగ్ చేస్తూ గడప గడపలో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వార జయసావిత్రి లక్ష్మీ నరసింహరామ్ , జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ ,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్ , కుడుపూడి జిజ్జి ,గుత్తుల నాగబాబు , కుడుపూడి రామకృష్ణ , మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూనవరంలో బతుకమ్మ నిమజ్జనం


కూనవరం ప్రభాతవార్త అక్టోబరు:3 : పూలనే దైవంగా కొలిచే గొప్ప సంస్కృతి బతుకమ్మ పండుగ చివరి రోజున కూనవరం మండలంలో వివిధ గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా దుర్గాదేవి మండపం వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ఆఖరి రోజున సుద్దుల బతుకమ్మగా పేర్చి మహిళలు ఆటపాటలతో ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామాల్లో వివిధ సెంటర్ల వద్ద పూలతో పేర్చిన బతుకమ్మలను ఆటపాటలతో ఊరేగింపుగా శబరి నది వద్ద నిమజ్జనం చేశారు. కూనవరం, టేకుల బోరు, తదితర గ్రామాలలోని వివిధ సెంటర్ల వద్ద నుండి భారీ ఎత్తున మహిళలు



బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇనుమడింపజేసేలా ఈ బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# ఆత్రేయపురం మండల గ్రామ పంచాయతీలలో చట్టబద్ధ గ్రామసభలు

ఆత్రేయపురం, అక్టోబర్ 3(ప్రభాత వార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాల్లో ఆదివారం అక్టోబర్ నెల 2వ తేదీ పురస్కరించుకుని గ్రామ సభలను చట్టబద్ధంగా నిర్వహించినట్లు ఎంపీడీవో నాతి బుజ్జి, ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి శ్రీనివాస్ లు తెలిపారు. తొలుత ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాలలో మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాగా మండలంలో ర్యాలీ గ్రామంలో జరిగిన సభలలో జిల్లా పరిషత్ సభ్యులు బోనం సాయిబాబు, గ్రామసభలో మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ లు పాల్గొన్నారు. ర్యాలీ గ్రామంలో సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. అలాగే ఆత్రేయపురం గ్రామసభలో సర్పంచ్ గడ్డం సుధా, ఎంపీటీసీ సభ్యురాలు సరళ్ళ ధనలక్ష్మి, ఉప సర్పంచ్ ముదునూరి విష్ణుమూర్తి రాజు, వసంతవాడ సభలో సర్పంచ్ గాదిరాజు రామకృష్ణంరాజు,



మెర్లపాలెం గ్రామ సభలో మెర్ల శ్రీరామచంద్రమూర్తి, లొల్ల గ్రామ సభలో సర్పంచ్ కాయల జగన్నాథం, కట్టంగ గ్రామసభలో కరటూరి బ్రహ్మాజీరావు, వద్దిపర్రు గ్రామసభలో సర్పంచ్ హరిబాబుతదితరులు పాల్గొన్నారు. ర్యాలీ గ్రామంలో జరిగిన గ్రామసభ లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పిటిసి బోనం సాయిబాబు, సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి తదితరులు. పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాది అవకాశాలకు శిక్షణ

రాజవొమ్మంగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త : అల్లూరిజిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో నిరుద్యోగులయిన యువతీ, యువకులకు ఉపాది అవకాశాలులో భాగంగా అనకాపల్లి ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో టాటా టెక్నాలజీ సంస్థ అద్వరంలో 12 రోజులు పాటు శిక్షణ ఉంటుందని రాజవొమ్మంగి సి.ఐ రవికుమార్ తెలిపారు. శిక్షణలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందాలని అన్నారు. ఈనెల 5 తేదీ లోపు రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లలో దరకాస్తులను ఇవ్వాలన్నారు. శిక్షణ తదుపరి తమిళనాడులో టాటా సంస్థచే నెలకు రూ. 17 వేలు జీతం, ఉచిత వసతి సౌకర్యం కూడా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించాలని ఎస్.ఐ లు తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, కె.షరీఫ్ తెలియజేస్తున్నారు.

# ఎలుకలు మందు తిని మహిళ ఆత్మహత్య

అల్లవరం, అక్టోబర్ 03, (ప్రభాతవార్త): దీర్ఘకాల వ్యాధి తో బాధపడుతున్న ఓ మహిళ మనస్తాపంతో ఎలుకలు మందు తిని బలవన్మరణానికి పాల్పడింది. మొగళ్లమూరు గ్రామానికి చెందిన వాసర్ల పార్వతి ( 56) శనివారం ఎలుకలు మందు తిని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. ఆమెను అమలాపురంలోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు అల్లవరం ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బీవీసీ అధ్యాపకురాలికి
## జాతీయ స్థాయి ఉత్తమ టీచింగ్ అవార్డు..

అమలాపురం రూరల్, అక్టోబర్ 03, (ప్రభాతవార్త): బట్లపాలెం బీవీసీ ఐటీఎస్ లో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ఎంసీఏ డిపార్ట్మెంట్ కు చెందిన లక్ష్మి నల్లా కు ఉత్తమ అధ్యాపకురాలిగా అవార్డు లభించింది. ప్రముఖ సంస్థ ట్యూటర్స్ ప్రైడ్ ఆధ్వర్యంలో టీచింగ్ అవార్డు ప్రోగ్రాం ద్వారా జాతీయ ఉత్తమ టీచింగ్ అవార్డును రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పద్మావతి యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ కొలకూలూరి ఇనాక్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సంస్థకు 15 వేలు అప్లికేషన్లు వెళ్ళగా అందులో నుండి 150 మందిని అవార్డుకు ఎంపిక చేశారు దీనికి లక్ష్మీనల్లా మా కాలేజీ నుండి ఎంపిక కావడం హర్షనీయం అని బివిసి గ్రూప్ అధినేత కరస్పాండెంట్ బోనం కనకయ్య అన్నారు. చైర్మన్ కృష్ణ సతీష్, ప్రిన్సిపల్ జె.రామారావు, A.O జెవి కృష్ణారావు, విభాగాధిపతి ఆకెళ్ళగణేష్, కాలేజీ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# స్వామివారిని దర్శించుకున్న కోనసీమ జిల్లా
## అడిషనల్ ఎస్పీ లతా మాధురి...

సఖినేటిపల్లి అక్టోబర్ 3 ప్రభాత వార్త : సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి నరసింహస్వామివారిని దర్శించు కున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్పీ లతా మాధురి కుటుంబ సమేతముగా దర్శించు కున్నారు. వీరికి అర్చక స్వాములు ఆలయ మర్యాదతో స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదాశిర్వచనం శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదమును అందించినారు. ఈకార్యక్రమములో ఆలయ సహాయ కమీషనర్ వి. సత్యనారాయణ, ఆచార్య, అర్చక, వేదపండితులు మరియు సిబ్బంది పాల్గొని యున్నారు. ఆలయ పర్యవేక్షకులు పి. విజయ సారధి తెలిపారు.



# గోకవరం ఎంపీడీవో. కార్యాలయంలో.వైఎస్ఆర్ చేయూత..
## ముఖ్యఅతిథిగా.జగ్గంపేట నియోజకవర్గం
## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు


గోకవరం అక్టోబర్ 3 ప్రభాత.వార్త : కవరం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ చేయూత లబ్ధిదారులైన మహిళలకు చెక్కు అందజేసిన శాసనసభ్యులు జ్యోతుల.చంటిబాబు . ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అక్క చెల్లెమ్మలు అందరూ ఆర్థికంగా అన్ని రంగాల్లోని అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ చేయూత ద్వారా కొన్ని లక్షల మంది మహిళలకు కొన్ని వేల కోట్ల రూపాయలను నేరుగా అక్క చెల్లెమ్మల ఖాతాలకు జమ చేసి వారికి ఉపాధి అవకాశం కల్పించి వారిని ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందేలా చేయాలని ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ వైయస్సార్ చేయూత పథకాన్ని అమలు చేయడం జరిగింది అన్నారు. కావున ఈ వైయస్సార్ చేయూత పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క మహిళకు ఈ పథకం అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండల వైసీపీ



నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు మరియు మహిళా సమైక్య సిబ్బంది మరియు అధిక సంఖ్యలో మహిళలు పాలొన్నారు.

# గ్రామ స్వరాజ్యం మాటలు కాగితాలకే పరిమితమా..
## నిధులు లేక పంచాయతీ కార్యాలయాలు వెలవెల..

అంబాజీపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త : గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు.. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కలలుగన్న మహాత్మా గాంధీ కలలు కల్లలుగానే మిగిలిపోతున్నాయా? అదే నిజమనిపిస్తోంది. గ్రామాల అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత అవసరాల కోసం వాడుకోవడంతో నిధులు లేక గ్రామపంచాయతీలు వెలవెలబోతున్నాయి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల ఎదురుగా గ్రామాల్లో తిరగలేక సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 14వ ఆర్థిక సంఘం నిధులను వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తిరిగి ఇవ్వాలని, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే విడుదల చేయాలని గ్రామ సర్పంచులు కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాలకు మాచవరం, పుల్లేటికుర్రు గ్రామ సర్పంచిలు నాగాబత్తుల శాంతకుమారి, జల్లి బాలరాజులు తమ తమ గ్రామాల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహాలకు టిడిపి, జనసేన నాయకులతో కలిసి



ఆదివారం వినతి పత్రాలను సమర్పించారు. ఉప సర్పంచ్ లు సుంకర పేరయ్య నాయుడు, వీరా రవి,ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, వార్డు సభ్యులు కోట అన్నపూర్ణ, నేదునూరి సంధ్య, మద్దింశెట్టి శ్రీ లక్ష్మీపార్వతి, కొర్లపాటి వెంకటేశ్వరరావు,నెల్లి దుర్గాప్రసాద్, గోసంగి సత్యనారాయణ, మట్టపర్తి సాంబశివరావు, మాజీ ఎంపీపీ దాసరి వీర వెంకట సత్యనారాయణ, నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, డి.డి.వి. సత్యనారాయణ,నూకపెయ్యి చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నాయి : ఎమ్మెల్యే చిట్టిబాబు

అయినవిల్లి, అక్టోబర్ 3 ( ప్రభాత వార్త ) : ప్రాథమిక సహకార సంఘాలు రైతులకు ఎంతగానో తోడ్పాటును అందిస్తున్నాయని పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని అయినవిల్లి గ్రామంలో సిద్ధి వినాయక ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిమేన్ కమిటీచేత ఎమ్మెల్యే చిట్టిబాబు సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయదారులకు అవసరమైన సమయాల్లో రుణాలను ఇచ్చి పంట చేతికి వచ్చినప్పుడు వసూలు చేసుకోవడం ఈ సంఘాల ప్రత్యేకతని తెలిపారు. నాబార్డు పర్యవేక్షణలో ఆర్బీఐ రెగ్యులేటర్గా ఉంటూ నియమ నిబంధనలకు అనుగుణంగా సహకార బ్యాంకు లు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు తోడ్పాటును అందిస్తున్నాయని పేర్కొన్నారు.ఆనాడు రైతుల కోసం ధర్నా చేస్తే గుర్రాల చేత తొక్కించడమే కాకుండా , కాల్పులు జరిపారని గుర్తు చేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ఇస్తామంటే తీగల మీద బట్టలు ఆరబోసుకువచ్చని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేశారని , నేడు 9 గంటల పాటు కరెంటు ఇస్తున్నారని ఆయన తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు తీసుకువచ్చారన్నారు. అయినవిల్లిలో రూ. 500 కోట్లలతో విద్యుత్ స్టేషన్ ను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.జగన్ ప్రభుత్వంలో కుల , మత , రాజకీయ పార్టీల భేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సొసైటీ చైర్మన్ నంబూరి రాంబాబు మాట్లాడుతూ సొసైటీ స్థాపించి దాదాపు 100 సంవత్సరాలు పూర్తికావస్తుందని తెలిపారు . ఈ సొసైటీలో అయినవిల్లి, అయినవిల్లి లంక , వెలువలపల్లి , చింతనలంక , వెలువలపల్లి ఐదు గ్రామాల రైతుల ఉన్నారని తెలిపారు. రైతులందరూ సొసైటీ అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని తెలిపారు.



సహకార సంఘం పరిధిలో స్వల్పకాలిక (క్రాప్లోన్) రుణాలు, ట్రాక్టర్లు , కోళ్ల ఫాంలు, వరి కోసే యంత్రాలు తోపాటు గొర్రెల యూనిట్స్, పాడిగేదెలు, బోర్వెల్స్, పంపుసెట్స్కు దీర్ఘకాలిక రుణాలను అందజేయనున్నట్లు తెలిపారు. రైతుల అవసరాల కోసం ద్విచక్రవాహనాలకు రుణాలు ఇస్తారన్నారు. రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించడం లేదా రెన్యూవల్ చేసుకుంటూ అవసరమైన మేరకు రుణాలను పొందాలన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పంట పెట్టుబడికి ఇబ్బందులు కలుగకుండా సంవత్సరానికి రెండు పంటలకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను సహకారసంఘం అందిస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం సొసైటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. వారికి సకాలంలో రుణాలను ఇస్తూ ప్రైవేటు అప్పుల బారిన పడకుండా చూస్తుమని చెప్పారు. విత్తనాలు, ఎరువులు, వరి కొనుగోలు ద్వారా వచ్చిన లాభాలతో సొసైటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు , ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్ , కొండేటి వెంకటేశ్వరరావు , సొసైటీ చైర్మన్ లు కుడుపూడి రామకృష్ణ , మట్టపర్తి రామారావు , చిలువూరి సాయిరాజు , సర్పంచ్ లు కారకర శ్రీనివాస్ , వార జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్ , కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్ , కాశి సత్యనారాయణ , కుడుపూడి జిజ్జి , బయ్యా చినబాబు, గుత్తుల నాగబాబు , కాకిలేటి శ్రీనివాస్ , మిండగుదిటి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# అల్లవరం లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..

అల్లవరం, అక్టోబర్ 03, (ప్రభాతవార్త): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం అల్లవరం మండలంలోని పలు గ్రామాలలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల ఆనందరావు, పార్టీ నాయకులు పర్యటించారు. టిడిపి మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు ఆధ్వర్యంలో ఓడలరేవు, కొమరగిరిపట్నం, బెండమూర్లంక ఎస్.పల్లిపాలెం తదితరులు గ్రామాల్లో పర్యటించి సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. సభ్యత నమోదును వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా పలు గ్రామాలలో పలువురిని పరామర్శించారు. యాళ్ల బ్రహ్మానందం, యాళ్ల కాసుబాబు,యాళ్ల ఈశ్వరావు, కొల్లు విష్ణుమూర్తి, కొప్పాడి వెంకట రామకృష్ణ, పెమ్మాని రామారావు, తారాడి ఉమామహేశ్వరావు, కలిగితి సత్యనారాయణ,అవనిగడ్డ



తాతలు,కొప్పానాతి తాతాజీ, నిర్గునరావు,మంతెన సురేష్ రాజు, దాట్ల రాము రాజు, రుద్రరాజు రఘుపతి రాజు, దాట్ల రవీంద్ర, నడింపల్లి సీతారామ రాజు, నడింపల్లి బుల్లి రాముడు, నడింపల్లి సత్యనారాయణ రాజు,అల్లూరి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 నుంచి 22 వరకు, అన్నదాన ట్రస్ట్ కు భారీ విరాళాలు

ఆత్రేయపురం, అక్టోబర్ 3(ప్రభాత వార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 14 నుంచి 22 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు ప్రారంభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఆయన సోమవారం ఆలయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి సహిత ఐశ్వర్య లక్ష్మి హోమం ఆలయం ఆవరణలో జరుగుతున్నట్లు తెలిపారు. కాగా ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన ట్రస్టునకు భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కాగా ఆత్రేయపురం మండలం రాజవరంకు చెందిన కందుకూరి సూర్యతేజ శ్రీమతి సౌమ్య సుందరి దంపతులు తరపున మాజీ సర్పంచ్ కందుకూరి సుబ్బారావు ఆలయ అన్నదాన ట్రస్ట్ కు 1 లక్ష 10 వేలు రూపాయలు విరాళం అందించారు. అలాగే బి ళ్ల కుర్రు కు చెందిన వై శ్రీనివాసరావు 25 వేల రూపాయలు, విజయవాడకు చెందిన ఎన్ శ్యాం ప్రసాద్ శ్రీమతి శశిరేఖా దంపతులు 10వేల3 వందల రూపాయలు, ఏ విజయలక్ష్మి 10వేల 116 రూపాయలు, దుగ్గిరాలకు చెందిన సిహెచ్ శివప్రసాద్ శ్రీమతి కనకదుర్గ లు 10 వేల116 రూపాయలు, ఆకివీడు కు చెందిన



ఎన్ శ్రీనివాసరావు శ్రీమతి వీర వెంకట సత్యవతి దంపతులు 10వేల రూపాయలు , కొయ్యలగూడెం కు చెందిన ఏ సతీష్ బాబు శ్రీమతి నవ్యా దంపతులు 10వేల 116 రూపాయలు, విరాళాలుగా అందించారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆల్ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది దాతలకు స్వామివారి ఫోటోలు తీర్థప్రసాదాలు ఆశీస్సులు అన్నదానబాండ్లు అందజేశారు.

# ఏపీలో హెల్త్ యూనివర్శిటీకి ఎన్టీఆర్ పేరును యధావిధిగా కొనసాగించాలని పోస్ట్ కార్డుల ఉద్యమం

గోకవరం అక్టోబర్ 3 ప్రభాత.వార్త : గోకవరంలో తెలుగుదేశం పార్టీ నుండి పోస్ట్ కార్డుల ఉద్యమం!.గోకవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. ఎన్టీఆర్ పేరు మార్పుపై సీఎం జగన్ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈరోజు రాష్ట్రపతి గారికి ప్రధానమంత్రి కి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా తీవ్ర నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాలూరి బోను బాబు . రాష్ట్ర



తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్. గ్రామ కమిటీ ప్రెసిడెంట్ పోసిన ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు పాలాడి శ్రీను మేడిశెట్టి వీరబాబు. గునిపే భీమరాజు. పులపర్తి సురేఖ బుజ్జి, చీకట్ల రాజు. చింతాటి వెంకన్న. రాపాక వీరబాబు. చొడి శెట్టి గోపీనాథ్. పీత శ్రీను. వల్లూరి ప్రసాదు. బొబ్బర్ల వెంకటేష్ . వడ్లపాటి పవన్ . కొల్లపు చందు . పినిపే అభి. గునిపే భానుచంద్ర. గునిపే కిరణ్ . ఇనపాల ప్రసాద్. పెరుమళ్ళ బాపిరాజు మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps